పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 66 | ఆదివారం 7-6-2026 | పేజీలు 12 | వెల 5/-

## ఫాంహౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా

# కొట్లాడేందుకు సిద్ధం

### సీఎం రేవంత్‌రెడ్డి


**రంగారెడ్డి, జూన్6 : మీడియా టుడే**
బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (౧వశ్రీఖఅస్త్రుఖఋ జవీ =వఋుఖ్ష్త =వ౧౧౧) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. శనివారం కోహెడలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఫ్రూట్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లకు శంకుస్థాపన చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాళేశ్వరంలో చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. తాము వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కేవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు. ఈనెల 15వ తేదీ తర్వాత వడ్లు కొనకపోతే మోదీ సర్కార్ సంగతి చూస్తామని హెచ్చరించారు. తమకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ మార్కెట్ నిర్మిస్తామని తాము హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం తాము చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మాసిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, === వద్దంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని



ఆగ్రహించారు. వరంగల్ ఎయిర్‌పోర్టు కావాలని గతంలో తాము పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారని.. ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డంపడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.


## విద్యాశాఖలో 24 పోస్టుల భర్తీ

- టీజీపీఎస్సీ కొత్త నోటిఫికేషన్
- డీవైఈవో పోస్టులకు అవకాశం
- జూన్ 12 నుంచి దరఖాస్తులు



**హైదరాబాద్, జూన్ 6 మీడియా టుడే**
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో శుభవార్త అందించింది. విద్యాశాఖలో కీలకమైన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ అనంతరం నియామక ప్రక్రియను వేగవంతం చేస్తూ వరుసగా ఉద్యోగ ప్రకటనలు జారీ చేస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు కమిషన్ ప్రకటించింది. చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను భర్తీ చేయడం ద్వారా విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అభ్యర్థుల అర్హతలకు సంబంధించి టీజీపీఎస్సీ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జూలై 1 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 సంవత్సరాలుగా నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా బలహీన వర్గాలు, దివ్యాంగులు, ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని పేర్కొంది. అర్హులైన అభ్యర్థులు జూన్ 12 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు జూలై 19ను చివరి తేదీగా నిర్ణయించారు. చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ సూచించింది. ఈ నియామకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల పనితీరును మరింత సమర్థవంతంగా మార్చే అవకాశం ఉందని విద్యా రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం కావడంతో విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. పోస్టుల వారీ అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ఖాళీల వివరాలు, దరఖాస్తు రుసుము వంటి పూర్తి సమాచారాన్ని టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు కమిషన్ తెలిపింది. ఉద్యోగార్థులు పూర్తి నోటిఫికేషన్‌ను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## మాజీ మంత్రులతో సహా 300 మంది టీవీకేలో చేరిక



**చెన్నై, జూన్ 6 మీడియా టుడే**
తమిళనాట సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన అన్నాడీఎంకే కు గట్టి దెబ్బతగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులతో సహా 300 మందికి పైగా సభ్యులు విజయ్ సార థ్యంలోని అధికార తమిళగ వెట్రి కళగంలో శనివారం లాంఛనంగా చేరారు. పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయంలో తమిళనాడు జనవనరుల శాఖ మంత్రి ఎన్.ఆనంద్, రెవెన్యూ మంత్రి సెంగోట్టియన్, ప్రజాపనుల శాఖ మంత్రి ఆధవ్ అర్జున సమక్షంలో వీరంతా ఆ పార్టీలో చేరారు. టీవీకేలో చేరిన నేతలు, కార్యకర్తలను టీవీకే ఎమ్మెల్యే పి.వెంకటరామన్ స్వాగతిం చారు. ఇదొక గౌరవప్రదమైన కార్యక్రమం, చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. టీవీకేలో చేరిన నేతల్లో మాజీ మంత్రి వెల్లమాండి నటరాజన్, అన్నా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కమలాక్కన్నన్, అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే మైలాపూర్ నటరాజ్, మాజీ మంత్రి ఆనందన్, పరమకుడి అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే సాధన్ ప్రభాకర్, తిరుపత్తూర్ సిటీ కార్యదర్శి డీటీ కుమార్ మరో 300 మంది ఇతరులు ఉన్నారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రజలకు సరైన సేవలు అందించలేక పోతున్నందునే తాము టీవీకే చేరాలని నిర్ణయించుకున్నట్టు ఆ పార్టీలో చేరిన పలువురు నేతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జె.జయలలిత నాయకత్వంలో అన్నాడీఎంకే కార్యకర్తలంతా క్రమశిక్షణతో ఉండేవారని, ఆమె మరణం పార్టీకి తీరనిలోటుగా మిగిలిపోయిందని మాజీ మంత్రి, అన్నాడీఎంకే సీనియర్ నేత ఉడుమలై రాధాకృష్ణన్ పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ వెన్నంటే ఉన్నప్పటికీ సమర్థవంతంగా ప్రజాసేవ చేయలేకపోయామని, సంక్లిష్ట పరిస్థితుల్లో పనిచేయాల్సి వచ్చిందని అన్నారు.

## తెలంగాణ నీటిని ఆంధ్రాకు

# దోచిపెట్టే కుట్రలు

### సీఎం రేవంత్‌పై శ్రీనివాస్ గౌడ్ ధ్వజం



**మహబూబ్‌నగర్, జూన్ 6 : మీడియా టుడే**
కాంగ్రెస్ పాలనలో అన్ని జిల్లాల కంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్‌కు జరిగిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిన్న మంత్రి, ముఖ్యమంత్రి మాటలకు ప్రజల నుంచి స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైనా చిల్లర మాటలను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని హితవుపలికారు. పాత చింతకాయ పచ్చడిలా రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్‌లో శనివారం ఉదయం మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పర్యటన గురించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఆశతో ఎదురుచూశారని తెలిపారు. కానీ ఉమ్మడి జిల్లా ప్రజలకు సీఎం ఇచ్చింది ఏమీ లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చి కేసీఆర్ కట్టిన పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పరిశీలించిన వెళ్లారని తెలిపారు. కర్ణాటక జల దోపిడీకి మనం నిధులు ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును సీఎం ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆంధ్రా వ్యక్తిని సాగునీటి సలహాదారుగా పెట్టి తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏపీకి నీళ్లు తీసుకుపోయి పాలమూరును ఎండబెడతారంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జూరాలకు చుక్కనీరు వస్తలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులను పడావు పెడుతున్నదని విమర్శించారు. కర్ణాటకలో చర్చలు కొలిక్కి రాకుండానే బ్యారేజి కమ్ బరాజ్‌లపై ఎలా ఏరియల్ సర్వే చేశారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు చంద్రబాబు ఎన్‌వోసీ ఇస్తే బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తానని అంటున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ జల హక్కులపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మీరు తిరిగే రిజర్వాయర్‌లు కట్టింది కేసీఆర్ కాదా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు నిర్మాణానికి తట్టెడు మట్టిని కూడా రేవంత్ ప్రభుత్వం తీయలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసింది 45 కిలోమీటర్ల కాలువలు అని.. అందులో41 కిలోమీటర్ల కాలువలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం రూ.33,500కోట్ల పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ చేసిందని చెప్పుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి పనుల జాప్యానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

## అన్నామలైకి భారీగా మద్దతు..

### ఏకంగా 14 లక్షల మంది..




**రంగారెడ్డి, జూన్6 : మీడియా టుడే**
బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కొత్త రాజకీయ కార్యాచరణను ప్రకటించిన తమిళనాడు నేత, మాజీ ఐపీఎస్ అన్నామలైకి ప్రజల నుంచి ఊహించని మద్దతు వస్తోంది. వియ్ ది పీపుల్ పేరిట ఆయన ప్రారంభించిన రాజకీయ ఉద్యమానికి లక్షల మంది జైకొడుతున్నారు. వియ్ ది పీపుల్‌ను ప్రారంభించిన ఒక్క రోజులోనే కొత్తగా 14 లక్షల మంది వాలంటీర్లుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగడమే తన లక్ష్యమని అన్నామలై ఇప్పటికే స్పష్టం చేశారు. సామాన్యుల ప్రయోజనాలే కేంద్రంగా రాజకీయాలు ఉండాలని చెప్పారు. అసలైన మార్పునకు దారితీసే రాజకీయాల అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు గట్టి పునాదులు వేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. వ్యక్తి పూజకు, కుటుంబరాజకీయాలకు తావులేదని చెప్పారు. తన ఉద్యమానికి వాలంటీర్లే జీవనాడి అని అన్నారు. కొత్త తరం నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, క్షేత్రస్థాయిలో అసలైన మార్పు కోసం వాలంటీర్లు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణం.. ఇలా తమకు నచ్చిన రంగాన్ని వాలంటీర్లు ఎంచుకుని చేతనైన మేరకు తాముంటున్న చోట మేలి మార్పులు తీసుకురావాలని కోరారు. రాబోయే రోజులు మరింత మెరుగ్గా ఉండేలా తాను చేస్తున్న ప్రయత్నాలను చేయూతను ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## పాలమూరుపై రేవంత్‌కు

# హరీశ్ కౌంటర్

- సీఎం వ్యాఖ్యలపై విమర్శలు
- నీటి వాటాలపై ఆరోపణలు
- పాలమూరులో గులాబీ జెండా ఎగురుతుందన్న ధీమా



**హైదరాబాద్, జూన్ 6 మీడియా టుడే**
పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. ఓ వార్తా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హరీశ్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్రతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆందోళన చెందుతోందని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలిసిపోతాయనే భయంతోనే ముఖ్యమంత్రి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు వారు క్షమాపణ చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాంతంలో సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతుల అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులను చేపట్టామని, ప్రస్తుతం వాటి పూర్తి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రైతుల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన హరీశ్ రావు, రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో పాలమూరు ప్రాంతంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌తో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

## రాష్ట్రపతి పాలన నివారించేందుకే

# అలా చేశాం : స్టాలిన్



**చెన్నై, జూన్ 6 :మీడియా టుడే**
తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు తమ కూటమి పక్షాలను డీఎంకే అనుమతించడంపై ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తొలిసారి స్పందించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను నిరోధించాలనే ఏకైక ఉద్దేశంతోనే టీవీకేకు మద్దతిచ్చేందుకు తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను అనుమతించామని అన్నారు.

శనివారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో అన్నాడీఎంకేకు చెందిన పలువురు నేతలు డీఎంకేలో చేరడాన్ని స్టాలిన్ స్వాగతించారు. 'డీఎంకే భాగస్వామ్య పార్టీలు తమ ఆలోచనలను నాకు చెప్పగానే, మీరు వెళ్లాలనుకుంటే వెళ్లవచ్చు, అది మీ ఇష్టం, ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు, మిమ్మల్ని ఆపేది లేదు అని చెప్పాను. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన రాకుండా నిరోధించాలనే ఏకైక ఉద్దేశంతోనే అలా చేశాను. ఆ పని చేయకపోతే తమిళనాడులో బీజేపీ పాలనకు మార్గం సుగమం అయ్యేది' అని స్టాలిన్ అన్నారు. తమ కూటమిలోని పార్టీల మద్దతు వల్లే ప్రస్తుత ప్రభుత్వం (టీవీకే) నడుస్తోందన్నారు. తమతో నడిచిన పార్టీలన్నీ డీఎంకే అధికారంలోకి రావాలని కోరుకునే తమతో పెత్తుపెట్టు కున్నాయని చెప్పారు. జయాపజయాలు సహజమేనని, తాము విజయం వచ్చినప్పుడు పొంగిపోలేదని, పరాజయం ఎదురైనందుకు కృంగిపోయేది లేదని స్టాలిన్ స్పష్టం చేశారు. విజయాన్ని కోల్పోయినా, అధికారంలో లేకపోయినా ప్రతిపక్షంలో ఉంటూనే ప్రజాసేవ చేస్తామని చెప్పారు.

# సమితి సింగారంలో సుందరీకరణ పనులకు శ్రీకారం

**- రోడ్డు విస్తరణ, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి**

**- ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించాలని దుకాణదారులకు సూచన**



**మణుగూరు,జూన్ 06( మీడియా టుడే):**
సమితి సింగారం గ్రామపంచాయతీని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పంచాయతీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.రైల్వే గేట్ నుంచి జూనియర్ కళాశాల వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులను సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పక్కన ఉన్న డ్రైనేజీలను శుభ్రం చేయించి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ప్రధాన రహదారిపై పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్‌లను ఖాళీగా ఉంచాలని ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు దుకాణదారులకు సూచించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నిర్మించగలమని అన్నారు.సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలను దృష్టిలో ఉంచుకుని సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పాదచారుల భద్రత, గ్రామ సౌందర్యం, పరిశుభ్రతకు ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎం చారి, ఎండి యాకూబ్ అలీ, భాగం రవి, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్ అంకిత్

**- గ్రామ సభలో ప్రజల సమస్యలు విన్న కలెక్టర్.. అధికారులకు తక్షణ ఆదేశాలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 06(మీడియా టుడే):**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామ సభలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే సమర్థవంతమైన వేదికలని పేర్కొంటూ విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు.రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి...వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటును ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ఓటరు జాబితా సవరణ, బడిబాట కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి..ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచాలని కోరారు. గ్రామ సభలో రైతులు, గ్రామస్థులు పంట పొలాల రహదారులు, అదనపు విద్యుత్ లైన్లు, అంతర్గత రహదారులు, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,మాలోత్ భారతి, ఎంపీడీఓ జి.సుస్మిత మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో "సురక్ష మిత్ర" కార్యక్రమానికి శ్రీకారం

**ప్రజల అప్రమత్తతే నేరాల నివారణకు ఆయుధం: టీఆర్ఆర్**

**యువత, మహిళలు సమాజ మార్పుకు నాయకత్వం వహించాలి: ఎమ్మెల్యే**




**పరిగి, మీడియా టుడే జూన్ 6:-**
పరిగి పట్టణంలో నిర్వహించిన "సురక్ష మిత్ర" కార్యక్రమం ప్రారంభోత్సవానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పరిగి పట్టణంలో సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం అమలుకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా గారిని అభినందించారు .ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అయితే ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే వాటి లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులు, చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరిగే చిన్న చిన్న తప్పులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.చిన్న పొరపాట్లను విస్మరిస్తే అవి భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందన్నారు. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలో మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ఒక తల్లి చదువుకున్నదైతే కుటుంబమంతా విద్యావంతం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి, మంచి విద్యను అభ్యసిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలో ఉన్న వివిధ సామాజిక రుగ్మతలను తొలగించేందుకు యువత, మహిళలు, ప్రజలందరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 20న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలీ

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి**




**నిజామాబాదు జూన్6 (మీడియా టుడే ప్రతినిధి):**
"రాజీ మార్గమే - రాజ మార్గం"అంటూ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తేది:20 జూన్ 2026 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో చిన్న చిన్న కేసులు , ట్రాఫిక్ చలానాలు , మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు .అంతేకాకుండా , ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి**

**ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు**

**తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల**

**హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**




**నిజామాబాదు జూన్6 (మీడియా టుడే ప్రతినిధి):**
సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్, నిజామాబాద్ పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి, బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు, ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏసీపీ శ్రీనివాస్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రశాంత్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన మెదక్ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా
మీడియా టుడే
జూన్ 6**
పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు చేస్తున్నట్లు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం నాడు చిన్న శంకరంపేట్ మండలంలోరాదేశాం ఫంక్షన్ హాల్‌లో మండలంలోని లబ్ధిదారులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మొత్తం 115 మంది లబ్ధిదారులకు రూ.1,05,12,480/- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం మెరుగుదల: ఏపీఓ ధనంజయరాజు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 6 :**
గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏపీఓధనంజయరాజు పిలుపునిచ్చారు. చిన్నంబావి మండలంలోని గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సర్పంచ్ దివ్యశ్రీ--రంజిత్‌కుమార్, ఉప సర్పంచ్ బిచ్చన్న, పంచాయతీ కార్యదర్శి సుభాషిణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా మలేరియా, డెంగీ వంటి వ్యాధులను నివారించవచ్చని ధనంజయరాజు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఆరోగ్యకరమైన గ్రామాభివృద్ధికి పరిశుభ్రతే పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాషిణి, ఏఈఓ, ఉప సర్పంచ్ బిచ్చన్న, వార్డు సభ్యురాలు సుగుణమ్మ, మాజీ సర్పంచ్ రంజిత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ మంజుల, సీనియర్ మేట్ మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**శుక్రవారం జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్.**

**జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా తరచు ప్రత్యేక డ్రైవ్ లు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06**
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ లక్ష్యంగా శుక్రవారం రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 84 మంది మందు బాబులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు ఇతర నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని,ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ మహేష్ బి. గితే గారు హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారుజిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# గణేష్ పల్లి లోపారిశుధ్యం పై అవగాహన సదస్సు

**మర్కుక్ జూన్ 6 (మీడియా టుడే)**



మర్కుక్ మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పుట్ట రామరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా పరిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగి ప్రజలకు అనేక రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయి కాబట్టి మురుగునీరు వ్యర్థాలు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పీూ అమీనా బేగం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట నర్సింలు, సెక్రటరీ, వార్డు మెంబర్లు అక్కమ్మ, కవిత , స్వామి, కనకయ్య, సుమతి, నాగరాజు అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ ,గ్రామరియు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొనడం జరిగింది,

# మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఉచితంగా బోర్లు వేసి మోటార్ బిగించిన మెదక్ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**
మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తన దాతృత్వాన్ని చాటారు. నెలల తరబడిగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తన సొంత నిధులతో తాగు నీటి బోరు వేయించి పరిష్కరించారు. నీరు పుష్కలంగా పడడంతో స్థానిక గిరిజన ప్రజలు గ్రామస్థులు ఇక నీటి సమస్య తీరిందం టూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే... చిన్న శంకరంపేట మండలం లికోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో(మీూూ) ద్వారా తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్లను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న శంకరంపేట మండలం మండలం కోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో గిరిజనులకు తాగునీటి సమస్య నెలకొన్న సందర్భంలో. బోరులో నీరు రావడం నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల గ్రామస్థులు నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో గ్రామంలో తాగు నీటి బోరు వేయించారు. నీరు పుష్కలంగా పడడంతో ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు నిర్వహించి ప్రారంభించారు తమ గ్రామంలో నెలకొన్న తీగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును స్థానికులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామం, తండా కూడా తాగునీటి సమస్యతో బాధపడకుండా చూడటమే నా లక్ష్యం. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుంటాను" అని తండాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వెంటనే సొంత నిధులతో బోరు మోటార్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బోరు మోటార్ల ప్రారంభంతో స్థానిక గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, , అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయం కోసం ఎదురుచూసి కన్నుమూసిన వృద్ధురాలు

**రాజ్యాంగం ఇంకా బతికే ఉందా? - చెన్‌బసమ్మ కుటుంబ సభ్యులు**

**మార్చ్ 17,2026 నాడు "మీడియా టుడే" లో "వృద్ధ మహిళ న్యాయ పోరాటం" వార్త కథనం కూడా వచ్చింది**




మీడియా టుడే
75 ఏళ్ల వృద్ధురాలు పక్షవాతంతో మంచాన పడ్డా
సంవత్సరాలనుండి న్యాయం కోసం పోరాటం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 6:**
వికారా బాద్ జిల్లా, తాం దూర్ పట్టణంకు చెందిన చెన్‌బసమ్మ మరణం అధికార యంత్రాంగం వైఫ ల్యానికి నిదర్శనమా?. అనారోగ్యంతో బాధపడుతూ, తనకు సంబంధించిన ఆస్తి మరియు న్యాయ సమస్య పరిష్కారం కోసం సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి చివరకు పక్షవాతంతో మంచానికి పరిమితమైన 75 ఏళ్ల వృద్ధురాలు శ్రీమతి చెన్‌బసమ్మ గారు చివరకు 29-05-2026న కన్నుమూశారు.మార్చ్ 17,2026 నాడు "మీడియా టుడే" లో "75 ఏళ్ల వృద్ధురాలు పక్షవాతంతో మంచాన పడ్డా సంవత్సరాలనుండి న్యాయ పోరాటం" వార్త కథనం కూడా వచ్చింది. అయినా అధికారులు స్పందించలేదు. ప్రభుత్వ అధికారిక మాధ్యమాల ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ముఖ్యమంత్రి కార్యాలయం జమీన్‌ణ,వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు, స్థానిక చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశవేశ్వరరెడ్డి కి, తాండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు మనోహర్ రెడ్డి కి,తాండూర్ మున్సిపల్ చైర్మన్ కు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. ఇదేనా ప్రజాపాలన - ప్రగతి పాలన అని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.ప్రశ్న ఏమిటంటే --- తన జీవితకాలంలో న్యాయం కోసం ఎదురు చూసిన ఒక వృద్ధురాలికి న్యాయం చేయలేకపోతే, రాజ్యాంగం కల్పించిన హక్కులు సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి? ప్రభుత్వ కార్యాలయాలు,జిల్లా కలెక్టర్ కార్యాలయం,రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, ప్రజావాణి, ఉన్నతాధికారులు, ఇంకా అనేక వేదికల ద్వారా సమస్యను పలుమార్లు తెలియజేసినా పరిష్కారం దొరకకపోవడం బాధాకరం.అనేక ఫిర్యాదులు, పత్రాలు, వినతులు, ఆధారాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో, చెన్‌బసమ్మ గారు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం మహిళా హక్కుల గురించి గొప్పగా మాట్లాడే సమాజం, ఒక వృద్ధ మహిళ న్యాయం కోసం ఎదురుచూస్తూ కన్నుమూసినప్పుడు ఎక్కడ ఉంది? ప్రజల హక్కులను కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖలు ఈ పరిస్థితికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదా?"న్యాయం ఆలస్యమైతే అది కూడా అన్యాయమే" అనే సూత్రాన్ని ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తోంది.చెన్‌బసమ్మ గారు ఇక లేరు.కానీ ఆమె అడిగిన ప్రశ్నలు ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి.పేదలకు న్యాయం పొందే హక్కు ఉందా?వృద్ధుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత కాదా?రాజ్యాంగం కల్పించిన హక్కులు కేవలం పుస్తకాలకే పరిమితమా ?అధికారులు స్పందించకపోతే సామాన్యుడు ఎవరిని ఆశ్రయించాలి? కుటుంబ సభ్యుల విజ్ఞప్తి ఏమిటంటే, చెన్‌బసమ్మ గారు జీవించి ఉండగా పరిష్కారం కాలేకపోయిన ఈ సమస్యను ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి న్యాయం చేయాలి.అదే "ఆమె ఆత్మకు నిజమైన శాంతి కలిగించే మార్గమని" వారు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు

# బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించిన అదనపు కలెక్టర్,అటవీశాఖ అధికారులు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**
ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్ వాక్ లో పాల్గొన్నారు ,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బర్డ్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం మరియు సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, బర్డ్ వాక్ నిర్వహించామన్నారు.పోచారం జలాశయం , అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి చెందిందన్నారు.ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు,




విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను విక్షించాలని , పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి ,పక్షుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు, ప్రకృతిని దగ్గరగా ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడానికి బర్డ్ వాక్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ లు బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# నీట్ పరీక్షలను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్06( మీడియా టుడే ):**
రాష్ట్రంలో జరగనున్న నీట్ పరీక్షలను పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఆరోగ్య కార్యదర్శి క్రిష్టియానా, శాంతి భద్రతల డి.జి. మహేష్ భగవత్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ, మాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం, జూన్ 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో స్వయం సహాయక సంఘాలకు బస్సుల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. నైరుతి రుతుపవనాలు త్వరలో రాష్ట్రంలో ప్రవేశిస్తున్నందున యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులు అందజేసే కార్యక్రమం ఉన్నందున మహిళలను బస్సులలో జాగ్రత్తగా హైదరాబాద్ కు తీసుకురావాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్ లతో




కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించే నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి మరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుండి మండలానికి ఒక బస్సు చొప్పున 15 బస్సులలో స్వయం సహాయక సంఘాల మహిళలను తరలించడానికి చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్ కు బస్సులు సురక్షితంగా చేరుకునేలా పూర్తిస్థాయి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, నీట్ పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, జూన్ 7 2026

# నూతన మెనూ అమలులో రాజీ లేదన్న ఐటిడిఏ పీఓ రాహుల్

**- ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలకు సరఫరాల టెండర్ ప్రక్రియ ప్రారంభం**

**నాసిరకం సరుకులు సరఫరా చేస్తే మూడేళ్లపాటు బ్లాక్‌లిస్ట్**



**భద్రాచలం ,జూన్ 05( మీడియా టుడే):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, 32 గురుకుల విద్యాలయాలకు కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరాతో పాటు క్యాటరింగ్, స్వీపింగ్, శానిటేషన్ సేవల కోసం టెండర్ ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీదారుల నుంచి 278 టెండర్లు అందాయని తెలిపారు. అతి తక్కువ ధర కోట్ చేసిన అర్హులైన ఏజెన్సీలను కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేస్తామని చెప్పారు.నూతన మెనూ ప్రకారం తాజా కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్‌ను వారానికి మూడుసార్లు సరఫరా చేయాలని, వారానికి ఐదు రోజులు అరటిపండ్లు, రెండు రోజులు ఇతర పండ్లు అందించాలని సూచించారు.విద్యాసంస్థల్లో నాసిరకం సరుకులు సరఫరా చేసినట్లు ఫిర్యాదులు వస్తే లేదా తనిఖీల్లో గుర్తిస్తే సంబంధిత ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుని, మూడు సంవత్సరాలపాటు టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్ట్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిఎం జిసిసి సమ్మయ్య, ఏసిఎంఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రతకు అందరూ తోడ్పడాలి

**ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ - బాల పంచాయతీలతో సురక్షిత గ్రామాలు**

**బాలల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర - పిల్లల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు వేదిక**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం పాపన్నపేట మండలంలోని మంజీరా ఫంక్షన్ హాల్లో తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో, మై ఛాయస్ ఫౌండేషన్, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి బాల పంచాయతీలు సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామాల్లోని బాలబాలికల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసేలా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై బాల పంచాయతీ ప్రతినిధులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామాభివృద్ధి, బాలల సంక్షేమంలో పిల్లలను భాగస్వాములను చేయడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.బాల పంచాయతీ సభ్యులు గుర్తించిన సమస్యలను అధికారులు సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల అనుకూల వాతావరణం కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు




భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య, డీసీపీఓ నాగరాజు, సీసీఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సీఐడీ ఉమెన్ సేఫ్టీ వింగ్ సీఐ రాజేష్, రూరల్ సీఐ జార్జ్, యంగిస్తాన్ ఫౌండేషన్ ప్రతినిధి వృత్విక, విజన్ ఎన్‌జీఓ ప్రతినిధులు రాజు, యాదగిరి, తహసీల్దార్ సతీష్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, పీఎం శ్రీ పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, నాయకులు శ్రీకాంత్ అప్ప, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాములు, కిష్టయ్య, నాయకులు శివయ్య, సంగమేష్, ప్రసాద్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వివిధ గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు :సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం,జూన్06(మీడియా టుడే)- :** గ్రామాల సమగ్రాభివృద్ధికే తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై అజయ్ కుమార్,గ్రిడ్ డిఇ అభినయ్,,ఏపీఓ శ్రీనివాసరావు గ్రిడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు అభిలాష్,సతీష్, , పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్,దున్న లింగయ్య,పోలెబోయిన విజయ నాగరాజు,నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, వైద్యశాల సూపర్డెంట్ విద్యాసాగర్, ఆర్ ఐ మల్సూర్,ఏఈఓ వెంకటరెడ్డి,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఏ ఎల్ ఎం ఎల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,గ్రామ పెద్దలు పందిరి వెంకటరెడ్డి,ఎలక రామిరెడ్డి,పందిరి శ్రీనివాస్ రెడ్డి,షేక్ జలీల్,ఎలక సంజీవరెడ్డి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త లు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికలు తమ సమస్యలపై నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలి

**జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్**

**ఆసిఫాబాద్ మండలం పాడిబండ గ్రామంలో నిర్వహించిన**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక**

**గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**




**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్06( మీడియా టుడే ):** ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజలను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమపై జరిగే వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు, మోసాలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్ వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని అన్నారు.మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అమలు చేస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. షీ టీమ్స్, భరోసా సెంటర్లు, ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ సేవలు, సైబర్ భద్రత అవగాహన కార్యక్రమాలు, డయల్-100, డయల్-112, హాక్ ఐ (ఝుషని జుఎవ) యాప్, మహిళా హెల్ప్‌లైన్-181, చైల్డ్ హెల్ప్‌లైన్-1098 వంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, సమాజ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.గ్రామసభలో గ్రామస్తులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఆసిఫాబాద్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డివిజనల్ లెవల్ పంచాయతీ ఆఫీసర్ ఉమర్, భరోసా సెంటర్ ఇన్‌చార్జి ఎస్ఐ దివ్య, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటిఐ లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం ప్రిన్సిపల్ జి. దేవానంద్

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 5 2026:**



మందమర్రి పట్టణంలో ఐటిఐ లో 2026 - 27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ ల లో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి. దేవానంద్ తెలిపారు. ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్ ల లో ప్రవేశాల కోసం ఈ నెల 25 నుండి 8 వ వరకు ఆన్ లైన్ లో వంద రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. పట్టణంలోని ఐటిఐ లో కోర్సులు ఎలక్ట్రిషన్, ఫీట్టర్ డీజిల్ మెకానిక్, డ్రాట్స్ మెయిన్ సివిల్, మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్, ఆటో మిషిన్, ఇండస్ట్రియల్ రోబోటిక్, బేసిక్ డిజైనర్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎస్ ఎస్ సి,ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ధ్రువ పత్రాలు ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి లలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# త్రిపురారం వ్యవసాయ బావి హత్య కేసు చేదన

**కేవలం 24 గంటల్లోనే మిస్టరీ వీడింది**

**త్రిపురారం మండలం: నల్లగొండ జిల్లా- (మీడియా టుడే)**

వ్యవసాయ బావిలో లభ్యమైన మహిళ మృతదేహం కేసులో నిందితుడు అరెస్ట్. సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా విశ్లేషణతో కేసును ఛేదించిన త్రిపురారం పోలీసులు.అక్రమ సంబంధమే హత్యకు కారణమని వెల్లడి.నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండల పరిధిలో వ్యవసాయ బావిలో మహిళ మృతదేహం లభ్యమైన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే.ఈ కేసును త్రిపురారం పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి తమ సమర్థతను మరోసారి నిరూపించారు. అత్యంత వేగంగా విచారణ చేపట్టి మృతురాలి గుర్తింపుతో పాటు హత్యకు పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకోవడం విశేషం,పోలీసుల వివరాల ప్రకారం, మృతురాలు మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలానికి చెందిన తిరుపతమ్మగా గుర్తించారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.సంఘటనా స్థలం పరిసరాల్లో లభించిన ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డులు,మొబైల్ టవర్ లొకేషన్ వివరాలను సమగ్రంగా పరిశీలించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితుడైన లింగప్పను అదుపులోకి తీసుకుని విచారించగా,అతడు నేరాన్ని ఒప్పుకున్నట్లు వెల్లడించారు.తిరుపతమ్మతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిపిన నిందితుడు,వ్యక్తిగత విభేదాలు మరియు సంబంధాల నేపథ్యంలో ఆమెను హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.పోలీసుల కథనం ప్రకారం, ముందుగా తిరుపతమ్మ చేతులను కట్టి, అనంతరం చీరతో గొంతు బిగించి హత్య చేశాడు.అనంతరం నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో మృతదేహాన్ని వ్యవసాయ బావిలో పడవేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి మృతురాలికి చెందిన సెల్‌ఫోన్, తాళిబొట్లు మరియు కేసుకు సంబంధించిన పలు కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆధారాలే కేసు ఛేదనలో కీలకంగా మారినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.నిందితుడిని తక్కువ సమయంలో గుర్తించి అరెస్ట్ చేయడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసిన తీరును ప్రశంసించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ,మహిళలు అపరిచిత వ్యక్తులతో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవలను వినియోగించి తక్షణ సహాయం పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో సిఐ సతీష్ రెడ్డి, ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అసాధ్యం అన్నారు సుసాధ్యం చేశావ్

**పట్టు వదలని విక్రమార్కుడు "వీర్లపల్లి శంకర్" - సవ్యసాచి గురితప్పని లక్ష్మీదేవి పల్లి.**

**సీఎంను వేధించి మరి సాధించిన వీర్లపల్లి.. - అనుమానాలను పటాపంచలు చేస్తూ సాధించిన రిజర్వాయర్**

**భూసేకరణ కోసం మంత్రులు, అధికారులతో సమీక్ష.. - లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు రంగం సిద్ధం**



**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి**

చుట్టుముట్టు ఎన్ని ఉన్నా సవ్యసాచిగా పేరున్న అర్జునుడి గురి మాత్రం కేవలం మచ్చ యంత్రంలో ఉన్న చేప మీదే ఉంటుంది.. అలా ఎమ్మెల్యే అయ్యాక ఎన్నో పనుల ఒత్తిడి ఉన్నా.. ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నా ఆయన దృష్టి మాత్రం ప్రధానంగా నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మీదే ఉంది. పాలమూరు ప్రాజెక్టులో అంతర్భాగమైన ఈ రిజర్వాయర్ ను గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది.. కెసిఆర్ వల్లనే కాని పని వీర్లపల్లి వాళ్ళ అవుతుందా.. అన్న అనుమానాలను పటాపంచలు చేశాడు.. పట్టువదలని విక్రమార్కుడిలా అడుగు ముందుకు వేసి అనుకున్నది సాధించాడు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాధించిన ఘనత ఇది. వ్యవసాయం చేసుకునే నియోజకవర్గ ప్రజలకు చిరకాలం పాటు గుర్తుండిపోయే రిజర్వాయర్ కలను సాకారం చేసిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి దక్కించుకోగలిగారు. ఒక్కసారి ఈ రిజర్వాయర్ పూర్వకథలోకి, వర్తమాన పరిస్థితుల్లోకి తొంగి చూస్తే..

**నిన్నటి కథ..**

పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు సంబంధించి బీఆర్ఎస్ హాయాంలోనే బీజం పడినప్పటికీ మొత్తం 21 ప్యాకేజీలకు గాను 18 ప్యాకేజీలు మాత్రమే పూర్తి చేయగలిగారు. ఉదండాపూర్ వరకు పనులు జరిగాయి. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో మాత్రం భూసేకరణ పేరిట జిల్లా కలెక్టర్ సమావేశాలు నిర్వహించినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ క్రమంలో ప్రతిపక్ష నాయకుడిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలకపాత్ర పోషించారు. పలుమార్లు రిజర్వాయర్ పై ఉద్యమించడమే కాకుండా అప్పటి సీఎల్పీ నేత ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రస్తుత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ప్రజా నాయకుడు గద్దర్ తదితర నేతలను తీసుకువచ్చి సమావేశాలు ఏర్పాటు చేసి విషయం వేడెక్కేలా చేశాడు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఇది సాకారం కాని కలగానే మిగిలిపోయింది. ఇక వర్తమానం లోకి వస్తే..

**అలుపు లేని పోరాటం..**

ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పటికీ ఒక విధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అలుపెరుగని పోరాటం చేశారనే చెప్పాలి. పలుమార్లు సీఎం వెంట తిరిగి ఆయననే ఈ రిజర్వాయర్ కోసం వేధించారు. అలాగే మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తో పాటు ప్రతి మంత్రిని కలిసి రిజర్వాయర్ గురించి ప్రస్తావించారు. ఇక్కడ నియోజకవర్గంలోని రైతాంగం ఈ ప్రాజెక్టు మీద ఎన్ని ఆశలు పెట్టుకుందో సవివరంగా చెప్పి తన వంతు ప్రయత్నం చేశారు. మొత్తానికి ఆయన ప్రయత్నం ఫలించింది. పాలమూరు ప్రాజెక్టుకు కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ కోసం తొలి విడతగా 587 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది అంటే దీని వెనుక వీర్లపల్లి శంకర్ కృషి అసమాన్యం.. అనిర్వచనీయం..

**సీఎం కదిలి వచ్చిన వేళ..**

పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి కదిలి వచ్చి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఇలాంటి వాళ్ళతో కలిసి సోమశిల లో సమీక్ష సమావేశం నిర్వహించారంటే దీని వెనక లక్ష్మీదేవి పల్లి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నమే ప్రధాన కారణం. 18 ప్యాకేజీలు పూర్తి చేసి 19, 20 21 ప్యాకేజీలను మాత్రం గత ప్రభుత్వం వదిలేసింది. ఇందులో భాగమే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్. దీనిపై ఎమ్మెల్యే వీర్నపల్లి శంకర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కొందరు మండలం లక్ష్మీదేవి పల్లి లో భూసేకరణ తక్షణమే చేపట్టాలని కోరారు. దీనివల్ల షాద్ నగర్ తో పాటు, పరిగి నియోజకవర్గానికి కూడా ప్రయోజనం ఉండడంతో ఇందులో అక్కడికి ఎమ్మెల్యే రామ్మోహన్ ను కూడా రామ్మోహన్ రెడ్డిని కూడా భాగస్వామిని చేశారు. ఇరువైపుల నుంచి ఒత్తిడి ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్పందించి ఈ రిజర్వాయర్ కు మోక్షం కల్పించారు. ప్రస్తుతం ఇక్కడ భూసేకరణకు వేగంగా రంగం సిద్ధం అవుతుంది. రైతాంగం కల త్వరలోనే సాకారం కాబోతుంది.

**అసాధ్యుడవి శంకరన్న..**

గతంలో 10 ఏళ్ల పాటు పాలించిన సీనియర్ నాయకుల వల్లనే కాని పని కొత్తగా ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన వీర్లపల్లి శంకర్ వల్ల అవుతుందా..? వీర్లపల్లి శంకర్ అమాయకుడు.. ఇది అతని వల్ల కాదు.. ఇలాంటి విమర్శలు అన్నింటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పటా పంచలు చేశారు. అర్జునుడు చేప మీద దృష్టి పెట్టినట్లు వచ్చినప్పటి నుంచి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు మీద ప్రత్యేక దృష్టి పెట్టి రిజర్వాయర్ ను తెరమీదకి తెచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాడు. అమాయకుడు కాదు అసాధ్యుడు అని నిరూపించారు. దీనికి కారణం ప్రధానంగా ఎమ్మెల్యేకు డబ్బు మీద ఆశ లేకపోవడం. ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చినందుకు ప్రజలకు గుర్తుండిపోయేలా ఏదో ఒకటి చేయాలనే సంకల్పాన్ని మనసులో ఉంచుకోవడం. భాగంగానే సొంత ఖర్చులతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీఎంతో పట్టుబట్టి మరి సాధించిన ఏకీ కృత పాఠశాల, ప్రస్తుత లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్. అందుకే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్వత్ర అభినందనలు అందుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేధించి సాధించి మరి తన నియోజకవర్గానికి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సాధించుకున్నట్టు ప్రభుత్వ పెద్దలే చెబుతున్నారు. కృత నిశ్చయంతో తాను పట్టుబడితే ఏదైనా సాధించగలనని నిరూపించారు. శంకరన్న.. నువ్వు సూపర్..

# అనుమతి లేని అనాధ శరణాలయాలపై కఠిన చర్యలు

**రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తే జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా**

**జిల్లాలోని అన్ని ఆశ్రయ గృహాలపై ప్రత్యేక తనిఖీలు: జిల్లా సంక్షేమ అధికారి శారద**

**మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 6):**

జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అనాధ శరణాలయాలు, స్వచ్ఛంద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శారద తెలిపారు. బాలల న్యాయ చట్టం--2015 ప్రకారం రిజిస్ట్రేషన్ లేకుండా బాలలకు ఆశ్రయం కల్పించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఒక సంవత్సరం వరకు జైలు శిక్షతో పాటు రూ. 1 లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఆమె ఒక ప్రకటన లో శనివారం హెచ్చరించారు. బాలల న్యాయ చట్టం--2015 ప్రకారం 0 నుంచి 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఆశ్రయం కల్పిస్తున్న ప్రతి అనాధ శరణాలయం, స్వచ్ఛంద సంస్థ తప్పనిసరిగా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలని పేర్కొన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని అనాధ శరణాలయాలు, స్వచ్ఛంద సంస్థలు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీసు శాఖ సహకారంతో జిల్లాలో రిజిస్ట్రేషన్ పొందిన అన్ని స్వచ్ఛంద సంస్థలు, అనాధ శరణాలయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆశ్రయ గృహాలను గుర్తించి వాటిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంపై మరిన్ని వివరాల కోసం జిల్లా బాలల రక్షణ సంరక్షణ అధికారి లేదా బాల రక్ష భవన్ కోఆర్డినేటర్‌ను 82478 14647, 85200 43943 నంబర్లలో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి శారద కోరారు.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

**డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు**

**నేడు ఉప్పల్ బాగాయత్‌లో ఎంఎంసీ నూతన కార్యాలయ భవనానికి భూమిపూజ**

**భారీ ఎత్తున హాజరుకావాలని కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 6):**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. నేడు సాయంత్రం 5 గంటలకు ఉప్పల్ బాగాయత్‌లో నిర్వహించనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంఎంసీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు పరిపాలనా సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు ఈ శాశ్వత కార్యాలయ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు,



అధికార ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులతో పాటు ప్రజలు సైతం భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పర్యటనతో మల్కాజిగిరి ప్రాంత అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## దొంతి వేణుగోపాలస్వామి గోశాలకు ప్రమిద ట్రస్ట్ దాతృత్వం100 గోవులకు, దూడలకు రూ.30 వేల విలువైన గ్రాసం అందజేత

**ట్రస్ట్ అధ్యక్షుడు దేవుని వెంకటేష్, సభ్యులకు కృతజ్ఞతలు**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**

మెదక్ జిల్లా శివంపేట మండలం దొంతి వేణుగోపాలస్వామి గుడిలోని గోశాలలో ఉన్న 100 ఆవులు, దూడలకు ప్రమిద ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నాలుగు ట్రాక్టర్ల గ్రాసం అందజేశారు. దీని విలువ సుమారు రూ.30,000.ఈ సందర్భంగా ప్రమిద ట్రస్ట్ అధ్యక్షుడు దేవుని వెంకటేష్ మాట్లాడుతూ, మూగజీవుల ఆకలి తీర్చే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసే బలాన్ని ఆ భగవంతుడు తనకు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రమిద ట్రస్ట్ సభ్యులకు, మిత్రులకు, ౫+ఖ స్టేట్ జనరల్ సెక్రటరీ అరికెల వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు అశోక్ జింకలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గోశాల నిర్వాహకులు ట్రస్ట్ సభ్యుల సేవాభావాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గుర్రై ఏఆర్ కానిస్టేబుల్ రాజు మృతి

**సీఎం బందోబస్తు విధులు ముగించుకొని**

**తిరుగు ప్రయాణంలో వస్తుండగా దుర్ఘటన**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 6:**

బందోబస్తు విధులు ముగించుకొని తిరిగి వస్తుండగా పిడుగుపాటుకు గుర్రై ఏఆర్ కానిస్టేబుల్ రాజు మృతి.కానిస్టేబుల్ రాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా ఎస్పీ.డాక్టర్.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వగ్రా.నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఉల్పారా గ్రామానికి చెందిన మద్దమల్ల.రాజు 2014 బ్యాచ్ ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై నాగర్ కర్నూల్ ఆర్మ్డ్ రిజర్వులో విధులు నిర్వర్తిస్తున్నాడు.గత రెండు రోజులుగా సీఎం బందోబస్తు నిమిత్తం సోమశిల లో విధులు నిర్వర్తిస్తున్నారు.శుక్రవారం సాయంత్రం బందోబస్తు విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా మామిళ్ళపల్లి గ్రామం సమీపంలో పిడుగుపాటుకు గుర్రై అక్కడికక్కడే మరణించడం జరిగింది.ఈ సమాచారం అందుకున్న ఉప్పునుంతల పోలీసులు మృతదేహాన్ని నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ గారు స్పందిస్తూ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర వెళ్లి ఏఆర్ కానిస్టేబుల్ రాజు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.వారి యొక్క కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని చెప్పడం జరిగింది.అలాగే రేపు వారి యొక్క స్వగ్రామమైన ఉల్పర గ్రామం వంగూరు మండలం నందు ప్రభుత్వ లాంఛనాలతోటి అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

## కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు మానుక సత్యం ముదిరాజ్ కు సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06**

కొనరావు పేట నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం ముదిరాజు కు మామిడిపల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సారుగు నరేష్ మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన మానుక సత్యం ను కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించడం సంతోషించదగిన విషయం అని అన్నారు . మానుక సత్యం ముదిరాజ్ అంచ అంచేలుగా ఉన్నత శిఖరాలకు ఏదుగాలని ఆకాంక్షించారు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కీసర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజులు విద్యాపరంగా కూడా రాణించాలని చెప్పడం జరిగింది, ఈ సన్మానం కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పెడతనపల్లి కనుకయ్య, ముదిరాజ్ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాల అనిల్ కుమార్ మరియు చందుర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల నారాయణ, నాయకులు పండుగ స్వామి, నిమ్మపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ గారు, నిమ్మపల్లి మత్స్య సొసైటీ అధ్యక్షుడు చీకటి దేవయ్య మరియు గ్రామ ఉపాధ్యక్షులు పిట్టల రమేష్ గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిపాల్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుంది

**అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిపాల్ కానిస్టేబుల్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**



శుక్రవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో శివంపేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మహిపాల్ రోడ్డు ప్రమాదంలో లారీని ఢీకొనడంతో దురదృష్టవశాత్తు మృతి చెందారు. జరిగిన ఈ విషాద ఘటన జిల్లా పోలీసు శాఖను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మహిపాల్ 2024లో పోలీసు శాఖలో చేరి, సుమారు సంవత్సరం పాటు క్యూఆర్టీ లో విధులు నిర్వహించారు. అనంతరం కొద్ది రోజుల క్రితమే బదిలీపై శివంపేట్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. తన స్వల్ప సేవా కాలంలోనే అంకితభావం, క్రమశిక్షణ, విధి నిర్వహణలో నిబద్ధతతో సహచరుల అభిమానాన్ని సంపాదించారు. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ మహిపాల్ స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి, క్లిష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.మహిపాల్ అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని అధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన కర్తవ్యనిష్ఠను స్మరించుకుంటూ నివాళులర్పించారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ప్రార్థిస్తూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## బీరంగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

**జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన**

**అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి**




**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 6 :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీరంగూడ డివిజన్-270లో పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను త్వరగా సాంక్షన్ చేసి వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని శశిధర్ రెడ్డి గారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఈశ్వర్ రెడ్డి, మల్లేష్, కృష్ణ యాదవ్, ప్రవీణ్ లు ఉన్నారు.

## వ్యవసాయ అధికారికి సన్మానం చేసిన కుంభి సర్పంచ్



**భైంసా జూన్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

భైంసా మండలం కుంభి గ్రామానికి కొత్తగా వచ్చిన వ్యవసాయ అధికారికి హరీష్ ను గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ పలువురు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు కలసి సన్మానం చేసి అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శులకు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**భైంసా జూన్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

దేగాం గ్రామ పంచాయతీ కి కొంత కాలంగా పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన భోజన్న ఇటీవల కుంటాల మండలం అందకూర్ గ్రామానికి బదలీ కావడంతో వారి స్తానంలో కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నివాసంలో ఇద్దరికీ సన్మానం చేశారు.

# అజాత శత్రువు ఎల్లన్న..

**ఎల్లన్న వర్ధంతి నాటికి సొంత నిధులతో 12 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు..**

**తెల్లాపూర్ జి. ఎల్లయ్య ఎన్క్లేవ్ లో మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారితో**

**కలిసి ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 6 :** తన చివరి శ్వాస వరకు కార్మికుల సంక్షేమం, హక్కులతో పాటు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అంకితం చేసిన మహోన్నత నాయకుడు.. అజాత శత్రువు ఎల్లన్న అని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం తెల్లాపూర్ పరిధిలోని జి ఎల్లయ్య ఎంక్లేవ్ లో కార్మిక నాయకుడు దివంగత ఎల్లయ్య 85వ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎల్లన్న గారి జీవిత చరిత్రపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తాను కార్మిక నాయకుడిగా పని చేసిన కాలం నుండే ఎల్లన్న తో ఆత్మీయ అనుబంధం ఏర్పడిందని తెలిపారు. నిరంతరం కార్మికుల హక్కుల, సంక్షేమం కోసం పోరాటం చేస్తూనే మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొంది అజాతశత్రువుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సూచనలకు అనుగుణంగా.. రాబోయే ఎల్లన్న వర్ధంతి లోపు సొంత నిధులతో 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎల్లన్న కుమారుడు విజయ ప్రతాప్, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, పాండురంగారెడ్డి, విజయ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమం, విద్య, గృహ కలల సాకారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు - విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే.**

**- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వెల్లడి**

**అశ్వాపురం,జూన్ 06( మీడియా టుడే):** పేద ప్రజల సంక్షేమం, సొంతింటి కలల సాకారం, విద్యార్థుల ప్రోత్సాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అశ్వాపురం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండలంలోని ఆనందపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలు తమ సొంత గృహాల్లో ఆనందంగా జీవించే అవకాశం పొందుతున్నాయని పేర్కొన్నారు.

**రూ.38.42 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..**

అనంతరం అశ్వాపురం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.38.42 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం కీలకంగా మారిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.







**ప్రతిభావంతులకు ఎమ్మెల్యే సన్మానం...**

తదనంతరం ఆనందపురం గ్రామానికి చెందిన ఆశ భవన్ తేజ్ ఇంటర్మీడియట్‌లో 970 మార్కులు, ఆయన సోదరి పదో తరగతిలో 555 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సూర్యప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, ఎంపీపీ సూపరింటెండెంట్ పిచ్చేశ్వరరావు, ఆర్ఐ లీలావతి, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వేములపల్లి రమేష్, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కోర్సా కృష్ణ, ఇర్పా కవిత, జిమ్మా ఝాన్సీ, కుంజా జాను, మూలమ్మ, లంకమల్ల కొండలరావు, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎం.డి. షార్ఫుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలను సందర్శించిన ఎంపీడీవో : జి జలంధర్ రెడ్డి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా**
**వలిగొండ జూన్ : 06**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వలిగొండ నాతాళ్ల గూడెం దాసిరెడ్డిగూడెం గ్రామాలలో శనివారం రోజు ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి గ్రామ సభలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ సభలలో గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా పథకాల అమలు తీరును సమీక్షించి లబ్ధిదారులు పొందిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ప్రజల అభిప్రాయాలు సమస్యలు సూచనలను తెలుసుకొని సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు పంట అవశేషాలు దహనాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతం తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. అలాగే గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు నాణ్యమైన విద్యా సదుపాయాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దశరథ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ ఎంపీఓ వై. ప్రేమలత తదితర మండల స్థాయి అధికారులు ఏపిఎం పంచాయతీరాజ్ ఏఈ ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ ఇరిగేషన్ శాఖల సహాయ ఇంజనీర్లు, వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేశం వార్డు మెంబర్లు దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి ఉపసర్పంచ్ రావుల ధనలక్ష్మి పద్మా రెడ్డి నా తాల్లగూడెం గ్రామ సర్పంచ్ మోటే జయమ్మ లింగస్వామి వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు దూరం

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్**


**ఆసిఫాబాద్, జూన్06( మీడియా టుడే ):** పరిసరాల పరిశుభ్రతతోనే వివిధ రకాల రోగాలకు దూరంగా ఉండవచ్చని ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని 19వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం '99 రోజుల కార్యాచరణ'లో భాగంగా ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టుపక్కల ఎక్కడా చెత్తచెదారం వేయవద్దని, ముఖ్యంగా డ్రైనేజీలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పడేయడం వల్ల మురుగు నీరు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. వార్డులలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, మున్సిపల్ యంత్రాంగం ద్వారా ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు హామీ




ఇచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేలా ఈ సమావేశానికి విచ్చేసిన ప్రజలకు మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలను అందజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, సాలం బిన్ అహ్మద్, జేబా షేక్, విద్యుత్ శాఖ ఏఈ కే లక్ష్మీ రాజం, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు సాయి శ్రావణ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో బీరంగూడ డివిజన్ సమగ్ర అభివృద్ధి

## అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 6**
ఎహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. ఆదివారం ఉదయం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఎమ్మెల్యే తో కలిసి పర్యటించారు. ప్రజలు సమస్యలను తెలుసుకుని..వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర అభివృద్ధి తమ లక్ష్యమని వారు తెలిపారు. హాజరైన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలలో అడ్మిషన్స్ తీసుకుంటున్న ఉపాధ్యాయులు.



**భైంసా జూన్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం నేపథ్యంలో శనివారం భైంసా పట్టణం కేంద్రంలోని ఏపీ నగర్ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు కలసి ఇంటింటికి వెళ్లి అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారునాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ఏపీ నగర్ ప్రజలు సహకరించాలని వారు బడిబాటలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు ప్రభుత్వం పాఠశాలలో చేర్పిస్తున్న ఉపాధ్యాయులు



**ముధోల్ జూన్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
రాంటేక్ గ్రామంలో ఉన్న మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రవేశం కోసం బడిబాట కార్యక్రమం శనివారం ఇంటింటా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారునాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం గ్రామస్తులందరూ సహకరించాలని వారు బడిబాటలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బసవరాజు, గ్రామ ఉప సర్పంచ్ జిడ్డు భూమన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంథని డిపో నూతన కమిటీ ఎన్నిక

**మంథని జూన్ 06 (మీడియా టుడే):**



టి జి ఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీని శనివారం ఎందుకున్నారు. ఈ కమిటీలో ముఖ్య సలహాదారులుగా వి ఐలయ్య ఏ డి సి, చైర్మన్ ఏ రమేష్, అధ్యక్షులుగా ఎస్ శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బి జనార్ధన్,ప్రధాన కార్యదర్శిగా కె కె రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎండి మునీర్,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె ఆర్ రావు,కోశాధికారిగా బి తిరుపతి అలాగే గ్యారేజ్ విభాగంలో ప్రధాన కార్యదర్శి జి కృష్ణ,మహిళా విభాగంలో ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇంతియాజ్ బేగం, వైస్. ప్రెసిడెంట్ ఏ గోపి,సహాయ కార్యదర్శి గా ఎస్ రాజయ్య తోపాటు 40మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నికొన్నారు. అలాగే కరీంనగర్ రీజియన్ జిల్లా కమిటీలో మంథని డిపోకు చెందిన చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా వి ఐలయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సదానందం, అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్ సదయ్య, మహిళ అసిస్టెంట్ సెక్రటరీగా వి ఏసుమని ని నుయమితులయ్యారు. అనంతరం డిపో మేనేజర్ వద్ద కొత్తగా ఎన్నికైన సభ్యులకు రీజినల్ కమిటీ సభ్యుల సమక్షంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన కమిటీని డిఎం అభినందించారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

**పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి**

**జల వనరులు సంరక్షించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06 :**
ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ – 2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ కాలయాపన

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు :బోనగిరి ఉపేందర్

**నడిగూడెం, జూన్ 06(మీడియా టుడే)–:**
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కొత్తగా అర్హులైన వారికి రెండు లక్షల పెన్షన్లు ఇస్తామని, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డులు అందిస్తామని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు గొప్పగా ప్రకటించి, ఇప్పుడు ఆ హామీలను గాలికొదిలేశారని బిఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ తీవ్రంగా విమర్శించారు. నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చడం లేదన్నారు. ఆవిర్భావ దినోత్సవం నాడు కొత్త పెన్షన్లు, హెల్త్ కార్డ్లు, పాత ఫిక్షన్ దారులకు 2000 నుంచి 4000 చేస్తామని. వికలాంగులకు 4000 నుంచి 6000 చేస్తామని. ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడిన పాలకులు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రకటనలు నమ్మి, ఈ కొత్త పథకాల కోసం అర్హులైన పేద ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్కమ్ (ఆదాయం), క్యాస్ట్ (కుల) ధృవీకరణ పత్రాల కోసం వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని, పనులు మానుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు పేద ప్రజల జేబులు ఖాళీ అవుతున్నా, ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ, సమాధానం చెప్పలేక 'డైవర్షన్ పాలిటిక్స్' (ప్రజల దృష్టి మళ్లించే రాజకీయాలు) చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాలయాపన పక్కనబెట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లు, ఆరోగ్య భద్రత కార్డులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.



# గ్రామ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

## - సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్



**మంథని, జూన్ 06 (మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శనివారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ గ్రామంలోని పది సమస్యల పైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శానిటేషన్, విద్యుత్ స్తంభాల గురించి, రైతులు వేయవలసిన పంటల గురించి ఆమె వివరించారు. బాల్య వివాహాల గురించి ప్రజలు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొని వంగిన కరెంట్ పోల్స్ ,వేలాడుతున్న తీగలను తాగవద్దని , తడిచేతులతో కరెంటు స్విచ్ లు ఆన్ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేయవలసిన పంటల గురించి అలాగే ఎలాంటి పంటలు వేసుకోవాలో వివరించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.జిపిఓ మాట్లాడుతూ ఓటర్ల సవరణ గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీఓ షబ్బీర్, ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, దేవరకొండ పోచం, శనిగారపు సుమలత, కాజీపేట తిరుపతి , భోగే సంపత్, భోగే రాజేశ్వరి, దేవల లక్ష్మి, కార్యదర్శి సరస్వతి, సతీష్ కుమార్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుర్తిఇందిరానగర్‌లో ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు

## -హర్షంవ్యక్తంచేసినఇందిరానగర్ కాలనీవాసులు

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 06**
పట్టణంలోశనివారంఇందిరానగర్20వవార్డులోపజలనివాసాలసమీపంలోప్రవ వాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించేందుకు సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి,కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కి స్థానిక కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారకాలనీవాసుల విజ్ఞప్తికి స్పందించిన ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపునకు చర్యలు తీసుకోవడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ లలితా శ్రీకాంత్ రెడ్డి,మాజీ



కౌన్సిలర్లు చిత్తారి శ్రీనివాసులు--ఎల్లమ్మ, పద్మచిన్న తదితరులు ప్రజల తరఫున ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ మరియు సంబంధిత అధికారులకు ధన్యవాదాలుతెలిపారు .ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమస్య పరిష్కారానికి సహకరించిన ప్రజాప్రతినిధులనుకాలనీవాసులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ఇదే విధంగా స్పందించాలని కోరారు.

# మన కాలనీ మన భద్రత మన బాధ్యత




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 6 :**
మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి కాలనీ లో శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ మున్సిపాలిటీ చైర్మన్ గోనెలహరి, వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకట్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అగ్రికల్చర్ అధికారి రామకృష్ణ, ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే శ్రీరామరక్ష: సర్పంచ్ పరమేశ్వర్



**జగదేవ్‌పూర్ : జూన్ 6, మీడియా టుడే,**
జగదేవపూర్ మండలంలోని బి.జి. వెంకటాపూర్ గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామస్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సమిష్టి కృషి, భాగస్వామ్యం, ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. కేవలం ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యం కాదని, గ్రామ ప్రజలందరూ బాధ్యతతో ముందుకు వస్తే బి.జి. వెంకటాపూర్‌ను గంగాదేవిపల్లి తరహాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో యువజన, మహిళా, రైతు, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, ఆరోగ్య, గ్రామ సమస్యల పరిష్కార కమిటీలను గ్రామస్థుల ఏకగ్రీవ నిర్ణయంతో ఏర్పాటు చేశారు. గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, నీటి సంరక్షణ, మహిళా సాధికారత, వ్యవసాయాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. కమిటీ సభ్యులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయగా, బాలవికాస ప్రతినిధులు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు, బాలవికాస ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీయువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీల్లో కార్డాన్ అండ్ సెర్చ్.. 39 వాహనాలు స్వాధీనం

**- సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై ప్రజలకు డీఎస్పీ అవగాహన.**

**- మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం ... డీఎస్పీ అరుణ్ కుమార్.**



**భద్రాచలం,జూన్ 06( మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున విస్తృత స్థాయిలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 37 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమైన డీఎస్పీ అరుణ్ కుమార్ పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించిన సూచనలు చేస్తూ, ప్రాంతీయ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కాల్ చేసి పోలీసు సేవలు పొందాలని సూచించారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 90 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేధింపులను మౌనంగా భరించకండి.. ఎదురించండి

**ఒక్క ఫోన్ కాల్ చేస్తే...మీకు రక్షణ కవచంలా నిలబడటానికి 'షీ టీమ్' ఎల్లప్పుడూ సిద్ధం.**

**జిల్లాలో గడిచిన 5 నెలల కాలంలో ఆకతాయిలపై16 పెట్టి కేసులు నమోదు**

**హాట్‌స్పాట్స్ ల వద్ద షీ టీమ్ మఫ్టీలో నిఘా .. మహిళల భద్రతకు భరోసా - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06**
: మహిళలు,బాలికలు, విద్యార్థినిలు ఎలాంటి వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా భరించకుండా నిర్భయంగా ఫిర్యాదు చేస్తే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారుగడిచిన 05 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 14 ఎఫైర్ లు,16 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో మహిళల,విద్యార్థినిల రక్షణకై పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని మహిళలు, విద్యార్థినిలు, బాలికలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే ఒక ఫోన్ కాల్ చేస్తే మీకు రక్షణ కవచంలా జిల్లా షీ టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాదని తెలిపారు .ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో, రద్దీగాల ప్రాంతాల్లో విద్యార్థులకు, మహిళలకు,ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ సోషల్ మీడియా మోసాలు/ మహిళ చట్టలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో గుర్తించిన హట్స్పాట్స్ వద్ద షీ టీమ్ బృందం నిత్యం మఫ్టీ డ్రెస్ లలో నిఘా ఉంచి మహిళలను, విద్యార్థిని లను వేధించే ఆకతాయిలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు .విద్యాసంస్థలల్లో,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 6, 2026:**
రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 1 వేయి 204 మంది అభ్యర్థులు నీట్-2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

**-ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్06**
ఖానాపూర్ మున్సిపాలిటీ వార్డుల్లో ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇందిరమ్మ చీరలు పంపిణీ చెషారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీ నీ ప్లాస్టిక్ రహితంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైంది అన్నారు ,రోజు వారి సరుకులకు వెళ్ళే మహిళలు ప్లాస్టిక్ కవర్స్ లో కాకుండా ఇంటి నుండే జుట్ బ్యాగ్స్ తీసుకెళ్తే ఇది సాధ్యం అన్నారు. మహిళా సంఘాల ద్వారా జుట్ బ్యాగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మహిళా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అన్నారు. మీ ఇంటికి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని రేవంత్ అన్న కానుకగా భావించాలి అన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీకి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఎవరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులది, అధికారులది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్కమిషనర్, ఎమ్మార్వో,స్తానిక కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ - పర్యావరణానికి ప్రమాదకరం

**జగిత్యాల మీడియా టుడే జూన్ 6**
ప్రపంచంలోని జీవరాశుల మనుగడ ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదంలోకి చేరిందని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చీజజ విద్యార్థులు వివిధ స్లోగన్లతో కూడిన ఫ్ల కార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి నోడల్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్ధాలను విద్యార్థులకు వివరిస్తూ, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ వాడకం తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతోందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , జూన్ 6 (మీడియా టుడే ):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మహిళలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ సూచించారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దూడ ప్రియాంక అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొని ఆమె మాట్లాడారు. మహిళలు, పిల్లల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, టోల్ ఫ్రీ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నందులాల్, ఉప సర్పంచ్ కోల తిరుపతి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ అరుణ, హెల్త్ సీహెచ్ఓ వసంత, ఇరిగేషన్ ఆఫీసర్ సయ్యద్, వ్యవసాయ అధికారి శ్రీనాథ్, రెవెన్యూ అధికారి, లైన్‌మన్, మిషన్ భగీరథ అధికారి మహేష్, ఆశా వర్కర్ ఆర్.మల్లీశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రం మంగ, వీఓఏ శిరీష, ఉపాధి హామీ కూలీలు, వీఓ సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో/జూన్ 6.** టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు.చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు.గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ కు తృటిలో తప్పిన ప్రమాదం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 6 :** నిజామాబాద్? అర్బన్? మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్?గుప్తా కు తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారును కంటైనర్? ఢీకొట్టింది. బిక్ నూర్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై బిగ్ నూర్ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి కంటైనర్? ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు మాజీ ఎమ్మెల్యేకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు అన్నారు. రహదారిపై భారీగా ట్రాఫిక్? స్తంభించింది. సమాచారం అందుకున్న బిక్ నూర్ పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్? క్లియర్? చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కోదండ రామాలయం నూతన పాల్గవర్గ ప్రమాణ స్వీకారం

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 6:** కోదండ రామాలయం చైర్మన్ గుగులోతు శ్రీను గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుశీట తండా గ్రామంలో శ్రీ సీతా సమేత శ్రీరామ చంద్రమూర్తి కోదండ రామాలయం నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో వేద బ్రాహ్మణులచే కోదండ రామాలయంలో జరిగింది రామాలయం చైర్మన్గ గుగులోతు శ్రీను సైదా వైస్ చైర్మన్ గా బానోతు సైదా పాండు ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సందీప్ నాయక్ సుక్కో కోశాధికారిగా గుగులోతు కరుణాకర్ హాంజీ కార్యదర్శిగా గుగులోతు రాజు బాలు కార్యదర్శిగా ధరావత్ రవీందర్ మంగ్య మరియు గౌరవ సలహాదారులుగా గ్రామ సర్పంచ్ బానోతు అరుణ రమేష్ ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్ మరియు రామాలయం అర్చకులు కొంపల్లి కృష్ణశాస్త్రి రవి శాస్త్రి లతో పూర్తి కమిటీ 9 మందితో నియమించి ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మీసాల సైదా లకుపతి బోనా జయరాం దివాకర్ టీచర్ సైదా యువకులు వీరేందర్ సుధాకర్ నరసింహ నాగు నాగరాజువీరు రాజు జబ్బర్లాల్ సతీష్ మహిళలు విజయ జ్యోతి సుక్కమ్మ మంగతి పూలు రోజా తదితరులు పాల్గొన్నారు



# మీసేవ దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే

**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 06(మీడియా టుడే):** మీసేవ ద్వారా అందిస్తున్న వివిధ ధృవపత్రాల జారీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ విధానాలపై ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు అవగాహన కల్పించారు.చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించి మీసేవ దరఖాస్తుల పరిశీలన, ధృవపత్రాల జారీ విధానంపై సమీక్షించారు.ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లాడుతూ, ఆదాయ, కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, ఈబీసీ, ఓబీసీ తదితర సేవలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు అప్లోడ్ చేసిన పత్రాల ఆధారంగానే జీపీఓలు, ఆర్ఐలు పరిశీలన చేపట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భౌతిక పత్రాల స్వీకరణ అవసరం లేదని స్పష్టం చేశారు.మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను గ్రామ పంచాయతీ అధికారులు ,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తమ మొబైల్ ఫోన్ ద్వారానే పరిశీలించి వినియోగంపై అధికారులకు అవగాహన కల్పించారు. యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించవచ్చని వివరించారు.మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని సూచించారు.దరఖాస్తుల నమోదు సమయంలో వివరాలు సక్రమంగా నమోదు చేసి, డేటా ఎంట్రీలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సైదేశ్వరరావు సూచించారు.ఈ సమావేశంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# సురభి మెడికల్ కాలేజీలో షి టీమ్ అవగాహన సదస్సు

**డిజిటల్ అరెస్ట్ , సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**పోలీస్ కమిషనర్ ఎస్.రష్మి పెరుమాళ్**

**చిగురు మామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06** సిద్దిపేట పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని . సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.బి. దుర్గ, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మీబాబు ,కళాశాల ఏఓ అమృత్ పాల్ సింగ్, మరియు ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల కోసమే శ్రమిస్తారని, నిరంతరం బాధల్లో ఉన్న ప్రజలను చూస్తూ, ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాల్సిన బాధ్యత ఈ రెండు రంగాలపై ఉందన్నారు. ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత తక్కువగా పంచుకోవాలని, ఆన్‌లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడాలని కోరారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న




వెంటనే, డబ్బులు లేదా డేటా దుర్వినియోగం కాకుండా ఉండటానికి ముందే సిమ్ కార్డ్‌ను మరియు బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి స్పష్టం చేశారు. సిద్దిపేటలో డ్రగ్స్ బారిన పడిన వారి కోసం డీ-అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఎవరైనా వ్యసనపరులు ఉంటే అక్కడ చేర్పించేలా సమాచారం ఇవ్వాలన్నారు

# ఈనెల 21 న జరగనున్న నీట్ 2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహిస్తాం

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06** హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు మరియు అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. రద్దయిన నీట్ 2026 పరీక్షను దేశవ్యాప్తంగా ఈనెల 21 న నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వరిధాన్యం కనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా 96% పూర్తయిందని మిగతా ధాన్యాన్ని రెండు,మూడు రోజుల్లో గా పూర్తి స్థాయిలో కొనాలని అన్నారు. ఈనెల 9 న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల బస్సులను ప్రారంభిస్తారని జిల్లాల నుండి బస్సులను ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి పంపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లను అందించేందుకు త్వరలో జిల్లాలకు క్లాత్ లు పంపిస్తామని వాటిని కుట్టేందుకు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఈ నెల 21 న నీట్ 2026 పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ మరియు ఇతర శాఖల సహకారంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లాలో పరిధాన్యం కొనుగోలును ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

# గొల్లపల్లిలో సీసీ కెమెరాల ప్రారంభం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్

**మహిళల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూన్ 6.** మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసులు, అత్యాచార నిరోధక చర్యలు, భరోసా కేంద్రం సేవలు, షీ-టీమ్స్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. జిల్లాలోని షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు.పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు భరోసా కేంద్రం ద్వారా మెడికో-లీగల్ సేవలు, మానసిక ధైర్యం కల్పించే సహాయ కార్యక్రమాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.

**సైబర్ మోసాలపై హెచ్చరిక**

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అపరిచితులు పంపే లింకులు, ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయవద్దని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యావంతులు కూడా సైబర్ నేరాల బారిన పడుతున్నారని, గ్రామస్థాయిలో అవగాహన పెంపొందించాలని కోరారు.

**సీసీ కెమెరాల ప్రారంభం**

గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. నేరాల విచారణకే కాకుండా, నేరాలను ముందుగానే నిరోధించడంలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
మరోవైపు మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామసభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, మహిళలు, గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రతే గ్రామాభివృద్ధికి పునాది

## మనుబోతులగడ్డ గ్రామసభలో చెత్త వర్గీకరణపై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ నెట్వర్క్ ఇంచార్జ్ జూన్ 6: మీడియా టుడే.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమలు చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఖానాపూర్ మండలం మనుబోతులగడ్డ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో చెత్త వర్గీకరణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్త సేకరణ, వర్గీకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటు, ఇంటింటికీ చెత్త సేకరణ, తడి–పొడి చెత్త వేరు చేసే విధానాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వివరించారు.ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, హానికర చెత్తగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని చెప్పారు. వంటింటి వ్యర్థాలు, కూరగాయల అవశేషాలు వంటి తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని, ప్లాస్టిక్, కాగితం, లోహ వ్యర్థాలు వంటి పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, చెత్త వర్గీకరణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.గ్రామసభలో అధికారులు చెత్త వర్గీకరణపై ప్రాక్టికల్ డెమో నిర్వహించి, తడి చెత్తను ఎలా వేరు చేయాలి, పొడి చెత్తను ఎలా నిల్వ చేయాలి, సానిటరీ మరియు హానికర వ్యర్థాలను ఎలా నిర్వహించాలనే అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పారిశుద్ధ్య నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ లేదా అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం బాధ్యతగా తీసుకున్నప్పుడే స్వచ్ఛ గ్రామాల లక్ష్యం నెరవేరుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని, గ్రామాభివృద్ధికి పరిశుభ్రత తొలి అడుగు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో భోగ శ్రీనివాస్, ఏపీఓ, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి ప్రమీల, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, ఉప సర్పంచ్ గొడుగు రమ, వార్డు సభ్యులు ఆబోతు రవి, మేకల వరదయ్య, ఎస్.కె. మీరా సాహెబ్, ఎస్.కె. మైరునిసా, మేకల లింగమ్మ, వల్లపు సమ్మక్క తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.“ప్రతి ఇంటి నుంచి చెత్త వర్గీకరణ ప్రారంభమైతేనే ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారుతుంది” అని సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. పరిశుభ్ర తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# గోదావరి వరదలపై హైఅలర్ట్.. ముందస్తు చర్యలకు కలెక్టర్ ఆదేశాలు

### - 73 అడుగుల వరదనైనా ఎదుర్కొనేలా యంత్రాంగం సిద్ధం కావాలి : అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 06(మీడియా టుడే):** గోదావరి వరదల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి వరదల సన్నద్ధతపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.ముంపునకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. బోట్లు, నాటుపడవలు, లైఫ్ జాకెట్లు, తాడులు, టార్చ్‌లైట్లు, హ్యాండ్ మైకులు, రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, ముంపు గ్రామాల ప్రజలతో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటల ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా, మండల స్థాయిల్లో కూడా కంట్రోల్ రూములు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు, తాగునీటి సరఫరా, విద్యుత్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 73 అడుగుల వరకు గోదావరి వరదలు వచ్చినా ఎదుర్కొనే విధంగా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.

# భీమలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం సందర్శించిన ఎమ్మెల్యే

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 06**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామ సమీపంలోని భీమలిం గంను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. భీమలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయా ్యయని, దేవాలయం నిర్మాణం, సమీపంలో బ్రిడ్జి నిర్మాణం 45 కోట్లు ఆ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు.భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి , ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని అన్నారు. భీమ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతామని అంతకు ముందు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. భీమ లింగేశ్వర స్వామి వద్ద భీమలింగం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ఆర్‌డబి, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు, ఆర్కిటెక్ట్ మరియు ఇతర సిబ్బంది, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్ గరిశ రవి బత్తిని లింగయ్య బద్దం సంజీవరెడ్డి యుగేంధర్ రెడ్డి పలుసం సతీష్ కాసుల వెంకన్న సంగం మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, తాడూరి లింగస్వామి, వరికుప్పల మల్లేశం, బత్తిని నగేష్ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి


### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్06**

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.2ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై మంటల్లో దగ్ధమైన గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ కారు



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో / జూన్ 6.**

ఐడీఏ బొల్లారం సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణిస్తున్న గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి కారును వెంటనే రోడ్డు పక్కకు ఆపి కిందకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం.ప్రమాద సమయంలో కారులో ఉన్న డ్రైవర్ సురక్షితంగా బయటపడటంతో ప్రాణనష్టం తప్పింది. కారు దగ్ధానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సాంకేతిక లోపమా, ఇతర కారణాలా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు.ఈ ఘటనతో ఔటర్ రింగ్ రోడ్డుపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

## మందమర్రి కానిస్టేబుల్ సురేందర్‌కు సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందనలు



**మందమర్రి / మీడియా టుడే, జూన్ 5 2026:**

మందమర్రి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఇదునూరి సురేందర్ కోర్టు డ్యూటీలో ప్రతిభ కనబరిచినందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కోర్టు డ్యూటీ నిర్వహణలో సురేందర్ చూపిన నిబద్ధత, సమర్థతను ప్రశంసించిన సీపీ, ఇదే ఉత్సాహం, స్ఫూర్తితో భవిష్యత్తులోనూ విధులు కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి, సిబ్బంది ఇలాంటి ప్రతిభను ప్రదర్శించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అబివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజా




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్06**

ఖానాపూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం 16 లక్షలతో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బస్టాండ్ ఆవరణలో టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు.త్వరతిగతిన నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలన్నారు.మున్సిపల్ కార్యాలయంలో నూతన జేసీబీ వాహనికి పూజ నిర్వహించి ప్రారంభించారులి ప్రజా ప్రభుత్వం లో మున్సిపాలిటీలు,గ్రామాలు అబివృద్ధి చెందుతున్నాయి అన్నారు.బస్టాండ్ ను నాయకులతో కలిసి పర్యవేక్షించారు,ప్రయాణికులతో త్రాగు నీరు వేసవి లో చల్లటివి ప్రయాణికులకు ఏర్పాటు చేయాలని డీఎం గారికి సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మున్సిపల్ చైర్మెన్,వైస్ చైర్మెన్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో పోస్టు చేసేటప్పుడు ఆలోచించండి

### సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే జైలుకు

**- తెలంగాణ పోలీస్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 6:** ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో గౌరవ సీఎం గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొర్ర చందర్ లాల్ అనే వ్యక్తి పై కేసు (395/2026) నమోదు చేసి జైలుకు పంపించిన తెలంగాణ పోలీసులు. సోషల్ మీడియాలో మితిమీరినవ్యాఖ్యలు చేసేటప్పుడు ఇంగితజ్ఞానం మర్చిపోవద్దు. అలా చేస్తే చట్టం పని చట్టం చేస్తుంది.

# సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై కలెక్టర్ కి టీఎన్జీవోస్ వినతిపత్రం.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత మరియు సౌకర్యాల కల్పన విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ దివాకర టిఎస్ సూచించారు.తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టి ఎన్ జి ఓ స్ యూనియన్ ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో జిల్లా కలెక్టర్ ని కలిసి సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వినతిపత్రంలోని అంశాలను శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని, హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.అలాగే, విద్యార్థులతో ఎలాంటి పనులు చేయించరాదని, హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.టీఎన్జీవోస్ ప్రతినిధులు 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి హాస్టళ్లలో మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ మరియు ప్లంబింగ్ సిబ్బంది ఏర్పాటు, నిత్యావసర సరుకుల సరఫరా, కామన్ మెనూ అమలు, సపోర్ట్ స్టాఫ్ నియామకం, కళాశాల హాస్టల్ వాచ్‌మెన్‌ల పెండింగ్ వేతనాల విడుదల, విద్యార్థులకు వైద్య సేవల విస్తరణ, సివిల్ సప్లైస్ బియ్యం మరియు ఉచిత వస్తువులను నేరుగా హాస్టల్ పాయింట్లకు చేర్చడం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రంలోని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, సాధ్యమైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం మరియు హాస్టల్ పరిపాలన బలోపేతం కోసం తాము కూడా పూర్తి బాధ్యతతో పనిచేస్తూ విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, జిల్లా కార్యదర్శి యన్. నాగేశ్వరరావు, జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్సుమెంట్ నిధుల విడుదల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు.




**చిలుకూరు:-జూన్ 6(మీడియా టుడే )**
విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల పట్ల దాగుడు మూతలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరికాదని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా చిలుకూరు తహసిల్దార్ కార్యాలయం లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అనంతరం వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలను విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ముప్పు తిప్పలు పెట్టి మూడు చెర్లనీళ్లు తాగిస్తున్నారని మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి గాని పని మాత్రం గడప దాటడం లేదని సంక్షేమ పథకాల కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం భావి భారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేందుకు నిధులు లేవా అని వారు ప్రశ్నించారు ఎన్నికల సందర్భంగా నోటికి వచ్చిన ప్రతి వాగ్దానాన్ని ప్రజలకు ఇచ్చి ఇవ్వాళ వాటి అమలు చేయలేక తలలు పట్టుకుని కూర్చున్నారని చదువుకునే విద్యార్థులకు ఉచిత స్కూటీ పథకం ఏమైంది అని వితంతువులకు దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్ రెట్టింపు చేస్తామన్న మాట ఏమైంది అని పెళ్లైన మహిళలకు నెలకు 2,500 ఇస్తామన్నారని ఇలా చెప్పుకుంటూ పోతే చాంతా డంత లిస్టు ఉన్నది అని ఏది ఏమైనప్పటికీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు ఐక్యమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు

**బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య మాట్లాడుతూ...**
గత సంవత్సరం ఫీజు రియంబర్స్మెంట్ విషయములు కాలేజీ యజమాన్యాలు ఐక్యమై రాష్ట్రవ్యాప్తంగా కాలేజీలు బంద్ పెట్టే పరిస్థితి దాపురించిన సందర్భంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపి వారికి కొన్ని వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేస్తే బాగుండేదని ఇప్పుడు కొత్తగా హైకోర్టు జోక్యం చేసుకొని ఎవరి ఫీజు చెల్లించుకోవాలి అని తీర్పు ఇవ్వడం వల్ల పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థినీ విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని అందువల్ల ప్రభుత్వం మిగతా అన్ని విషయాలను పక్కనపెట్టి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో కటికోల నాగేశ్వరరావు కొండా రాములు పేరూరి నాగయ్య సిద్దుల శ్రీనివాస్ వెంకటయ్య పరికె భరత్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారికి వినతి పత్రం అందజేత

### జార్జి రెడ్డి పిడిఎస్యు




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 6)**
ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రారంభం నేపథ్యంలో కళాశాల లో మౌలిక సదుపాయాలు మెరుగుదల ఏర్పాటు, నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని కళాశాలలు, బ్రాంచ్ లను సీజ్ చేయాలని మరియు విద్యా ర్థుల ఇతర సమస్యల పరిష్కారం కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లాలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా మీరు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలో పేతం కోసం ప్రత్యేక చొరవ తీసుకో వాలని జార్జిరెడ్డి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక సదు పాయాల సంపూర్ణంగా అందుబాటులో లేవు. పాఠ్యపుస్తకాలు, సమయాని కి అందడం లేదు. దీని వలన విద్యార్థుల విద్యా సముపార్జన పై తీవ్ర ప్రభావం పడుతుంది. కొన్ని కళాశాల భవనాలకు మరమ్మతు లు అవసరం ఉన్నది. మిడ్-డే మీల్ (మధ్యాహ్న భోజన పథకం) నాణ్యంగా అందించాల్సిన అవస రం ఉన్నది. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి, సంబం ధింత అధికారులకు ముందస్తు సమా చారం ఇస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తు న్నాము. మరోవైపు ప్రైవేట్ విద్యాసం స్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థలను నిర్వహి స్తున్నాయి. అనుమతులు లేకుండానే బ్రాంచీలు పేరుతో కళాశాలలు నిర్వహి స్తున్నాయి. విద్యార్థుల నుండి అధిక ఫీజులను వివిధ పేర్లతో వసూలు చేస్తున్నాయి. యూనిఫాం , షూ, నోట్ బుక్స్ వంటి వస్తువులను కళాశాలలోని విక్రయిస్తున్నాయి. నిబంధనలు పాటించని విద్యా సంస్థలను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పై సమస్యల పరిష్కా రానికి మీరు సకాలంలో తగిన చర్యలు తీసుకుంటారని మరియు ప్రభుత్వ విద్యా రంగ బలోపేతం కోసం ప్రత్యేక కృషి చేయాలని జార్జిరెడ్డి పిడిఎస్యు విజ్ఞప్తి చేస్తున్నది.డి ఐ ఈ ఓ హృదయ రాజ్ సార్ కి వినతి పత్రం ఇచ్చిన ప్రతినిధి బృందం లో జార్జి రెడ్డి పి డి ఎస్ యు గద్వాల జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, ఉపాధ్యక్షులు తిరుమల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్ , మన్యం, సభ్యులు తిరుమలేష్ పాల్గొ న్నారు.

# జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, అమ్మాయిలను ఉన్నత చదువులు చదివించాలి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి( జూన్ 6)**
జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, అమ్మాయిలను ఉన్నత చదువులు చదివించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు శనివారం ఆత్మకూరు మండలంలోని పిన్నంచెర్ల గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, అమ్మాయిలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ రఘునాథ్, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం - పేద ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

### కళ్యాణ లక్ష్మీ/ షాదీమూరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 6 )**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు వివిధ గ్రామాల ఉ గద్వాల టౌన్ చెందిన 600 మంది పైగా ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి / షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా 1 లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగినది. గద్వాల్ టౌన్ ఉ గద్వాల మండలం పరిధిలోని వివిధ గ్రామాల ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందనారు గతంలో గ్రామాలలో గత నాయకులు సరిగ్గా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ నేను గెలిచి నప్పటి నుండి ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందనరు గద్వాల నియోజకవర్గం వైద్యరంగం అభివృద్ధి చెందాలని అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వాలతో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ,నర్సింగ్ కాలేజ్, 300 పడకల హాస్పిటల్, సి.సి రోడ్లు డ్రైనేజీ, ప్రధాన రహదారులు రోడ్డు నిర్మాణంలో, జూనియర్ కాలేజీ, గురుకుల పాఠశాలలు,అభివృద్ధి చేసుకోవడం జరిగింది.అదేవిధంగా వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందాలని నెట్టెంపాడు ర్యాలంపాడు రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచే విధంగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే పరిశీలించడం జరిగినది. ప్రభుత్వం వాటిపై ప్రత్యేక దృష్టి తో త్వరగా రిజర్వాయర్ పనులను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు టీఎంసీల నీళ్లు 15 టీఎంసీలు పెంచే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. వాటి ద్వారా గట్టి ఎత్తిపోతల పథకము కూడా త్వరగా నిర్మాణము చేసుకొని రైతులకు రెండు పంటలకు నా వంతు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి మొదటి విడతలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు కరెంటు ఉచితం, రేషన్ కార్డులను సన్నబియ్యము ఇందిరమ్మ ఇల్లు,అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చీరలను పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల చెప్పిన ప్రకారం ఒక దాని తర్వాత ఒకటి నెర వేరుతుందని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు ఉచితంగా 24 రకాల కిట్టుతో పుస్తకాలను పంపిణీ. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాలలోనే బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం ), విద్యార్థులతో పాటు కళాశాలలోని విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి దశలవారీగా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడం జరుగుతుందని అని తెలిపారు.భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం లో గద్వాల టౌన్ ఉ గ్రామాలను మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి (జూన్ 6)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ వార్డు సభల నిర్వహణ, ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాలలో అధికారులు అందరూ పాల్గొంటున్నందున ఈనెల 8వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గుర్తించి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదు అని కోరారు. ఈవారం తదుపరి వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



# మాసాయిపేట మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కలకలం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 6**

మెల్లూరు-కొప్పులపల్లి మార్గంలో 4 ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం కాపర్ వైరు ఎత్తుకెళ్లిన దుండగులు, రైతుల ఫిర్యాదుమెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దుండగులు ధ్వంసం చేసి కాపర్ వైరు చోరీ చేసిన ఘటన శనివారం కలకలం రేపింది.మండలంలోని మెల్లూరు నుంచి కొప్పులపల్లికి వెళ్లే దారిలో, కొప్పులపల్లి శివారులో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన నాలుగు 25 హెచ్‌పీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తుతెలియని దొంగలు బద్దలు కొట్టారు. వాటిలోని కాపర్ వైరును దొంగిలించి పరారయ్యారు.శనివారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమై ఉండటాన్ని గమనించి వెంటనే మాసాయిపేట విద్యుత్ శాఖ ఇంజనీరు మనోహర్‌కు సమాచారం అందించారు. దీంతో ఆ ప్రాంతంలో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.సమాచారం అందుకున్న ఏఈ మనోహర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులకు ఫిర్యాదు చేసి, దొంగలను పట్టుకుంటామని తెలిపారు. యుద్ధప్రాతిపదికన కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తరచూ జరుగుతున్న చోరీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.



# ఆయుర్వేద ఆశ్రమం పర్యవేక్షించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్06**

కడెం మండలం నవాబ్ పేట్ ఆయుర్వేద ఆశ్రమం సత్యం ట్రెడిషనల్,మెడిసినల్ యోగా ఆశ్రమం ట్రస్టు. శనివారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్పర్యవేక్షించరు.అక్కడి ప్రత్యేకతలు తెలుసుకున్నారు,ఆయుర్వేదం ద్వారా వరు అందిస్తున్న చికిత్స,అక్కడి ప్రకృతి వనంలో వారు పెంచుతున్న ఆర్గానిక్ పండ్ల మరియు ఇతర చెట్లను పర్యవేక్షించారు,ఆర్గానిక్ ద్వారా రకరకాల పండ్ల చెట్లను పెంచడం హర్షణీయం అని ఎమ్మెల్యే గారు అన్నారు.ఆయుర్వేదం ద్వారా ఇక్కడే ప్రజలకు సేవలు అందించడం మంచి ఆలోచన అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆయుర్వేద డాక్టర్,తదితరులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తితో పెను ప్రమాదాన్ని తప్పించిన ఎస్సై రామ్మోహన్

## అశోక్‌నగర్‌లో గడ్డి వాముకు మంటలు.. వేగంగా స్పందించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది



**హైదరాబాద్ నెట్వర్క్ ఇంచార్జ్ , జూన్ 6,మీడియా టుడే ,**

వరంగల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్‌నగర్‌లో శనివారం ఇళ్ల మధ్య నిల్వ ఉంచిన గడ్డి వాముకు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నివాస గృహాల మధ్య ఈ ఘటన జరగడంతో మంటలు ఇళ్లకు వ్యాపించే ప్రమాదం ఏర్పడింది.ఘటనపై డయల్-100కు సమాచారం అందిన వెంటనే ఖానాపూర్ ఎస్సై జి. రామ్మోహన్ పోలీసు సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించి, పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఎస్సై రామ్మోహన్ చొరవతో మంటలు సమీపంలోని ఇళ్లకు వ్యాపించకుండా అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం స్థానికులకు ఊరటనిచ్చింది. అయితే పూస ప్రభాకర్‌కు చెందిన గడ్డి వాము పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.10 వేల మేర ఆర్థిక నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.ఘటన అనంతరం ఎస్సై రామ్మోహన్ స్థానిక ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఇళ్ల సమీపంలో గడ్డి వాములు, పంట అవశేషాలు, ఇతర మండే పదార్థాలను నిల్వ ఉంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.అగ్నిప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై జి. రామ్మోహన్, పోలీసు సిబ్బంది, అగ్నిమాపక శాఖ సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు. వారి సమయస్ఫూర్తి వల్లే భారీ ఆస్తి నష్టం, ప్రాణనష్టం తప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి

**మునగాల జూన్ 6 (మీడియా టుడే)-:**

మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో శనివారం జరిగిన సంఘం మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో కనీసం రెండింటిని వికలాంగులకు కేటాయించి, వికలాంగుల పట్ల తమకు తమ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. ఈ మేరకు ఆయన ఏపీ ముఖ్యమంత్రికి చంద్రబాబు ప్రత్యేకంగా లేఖ రాసినట్లు. సమావేశంలో తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తీవ్ర వైకల్యం ఉన్న వారికి రూ. 15 వేలు, ఇతర వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇవ్వడం మరియు 'ఇంద్రధనస్సు' పేరుతో ఏడు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పడాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కమిటీ పక్షాన ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు సీఎం చంద్రబాబు వికలాంగులకు సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ సాధికారత కల్పించడం అత్యంత అవసరమని గుర్తించాలని, అప్పుడే వికలాంగుల సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడిచినా చట్టసభల్లో వికలాంగులకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని. వికలాంగులకు విద్యా, ఉద్యోగ రంగాల్లో



మాదిరిగానే చట్టసభల్లో కూడా ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ ఉంటే వికలాంగులు సకలాంగులతో సమానంగా అభివృద్ధికి నోచుకుంటారని అందుకే వికలాంగుల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంటు వేదికలపై సమర్థవంతంగా వినిపించాలంటే వికలాంగుల ప్రతినిధులే చట్టసభల్లో ఉండాలని విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారు గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలో వికలాంగులకు అవకాశం కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్ర నాయకులు కడియ నరేష్, జిల్లా అధ్యక్షులు పసుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ప్రారంభించిన: సీపీ గౌష్ ఆలం.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06 :**

కరీంనగర్ పట్టణ కేంద్రం లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం , ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద శనివారం రోజు నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సీపీ గౌస్ అలం మాట్లాడుతూ. నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి, నిరంతరం పర్యవేక్షించడానికి ఈ నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు.సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కూలింగ్ గ్లాసెస్ పంపిణీ:ఈ కార్యక్రమంలో భాగంగా, భానుడి భగభగలకు సైతం వెరవకుండా రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్-కళ్ళద్దాలను సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్ , అంజయ్య , సబ్-ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

## 200 కోట్ల వ్యయంతో నిర్మాణం

## మహిళా సమైక్య భవనా నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

## కె. టి దొడ్డి మండల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి. ( జూన్ 6)**

గద్వాల నియోజకవర్గంలోని కె. టి దొడ్డి మండలం కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.రెండు వందల కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినదిఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు కె. టి దొడ్డి మండల అభివృద్ధి కొరకు తమ సొంత భూమిలను ఇచ్చి త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు 200 కోట్లతో ఏర్పాటు చేయాలని దూర దృష్టితో ఆలోచించి ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గద్వాల నియోజకవర్గంలో కె. టి దొడ్డి మండలం నూతన మండలం ఏర్పాటు అయిన సందర్భంగా ఈ మండలంలో అక్షరాస్యతలో వెనుకబడి ఉన్నది కాబట్టి ఈ ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చేయడం



కోసం యంగ్ ఇండియా స్కూల్ ను కేటాయించడం జరిగింది . అదేవిధంగా ఎస్టి గురుకుల పాఠశాలను కూడా ఈ మండలంకి కేటాయించడం జరిగింది అన్నారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కార్పోరేటెడ్ స్కూళ్లకు దీటుగా 20 ఎకరాలలో అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపాల్సిన అవసరం లేదు విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్య తో పాటు అన్ని రకాల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూలును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా మండలంలో అన్ని రకాల సముదాయం కూడా అభివృద్ధి చెందడం జరుగుతుంది. వ్యవసాయ రంగం వ్యాపార రంగం అభివృద్ధి చెందడం వల్ల ప్రజలు అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం తో పాటు వ్యవసాయ రంగం కూడా ప్రాధాన్యత కల్పిస్తూ ఈ ప్రాంతంలోని రైతులకు సాగునీరు తాగునీరు అందించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే విధంగా మొన్న గుడ్డేందొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించడం జరిగింది. నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.భవిష్యత్తులో మండల అభివృద్ధికి నా వంతు సహాయ శక్తులు కృషి చేస్తానని తెలిపారుమండలంలోని కె. టి దొడ్డి గ్రామంలోని మహిళా సమైక్య మహిళా మహిళా సభ్యురాలు సమావేశాలు నిర్వహించడానికి అదేవిధంగా మండల సమైక్య అభివృద్ధి కొరకు ఒక భవనం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఉచిత బస్సు, చీరల పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సహాయశక్తుల కృషి చేయడం జరుగుతుంది కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, స్థానిక సర్పంచ్ నారాయణ, సింగల్ విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు ఉరుకుందు, యుగంధర్ గౌడ్, మైలగడ్డ చంద్రశేఖర్, వెంకటన్న గౌడ్, శేఖర్ రెడ్డి, రాజేష్, ఆంజనేయులు, తిమ్మారెడ్డి, జంగిలప్ప రంగారెడ్డి, గంగాధర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వీరేష్, నాసిర్ నారాయణ, పిల్లి శీను మండల యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టేక్ డైవర్షన్ బోర్డులు భారీకేడ్లు ఏర్పాటు చేయాలి
### భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్



**చిలుకూరు :-జూన్ 6(మీడియా టుడే )**
చిలుకూరు మండలంలోని బేతావోలు మరియు చిలుకూరు రహదారి లో ఉన్న ముక్త్యాల సాగర్ కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణంలో దారి మళ్లింపు సరైన సూచన బోర్డులు భారీకేడ్లు లేకపోవడంతో అటువైపు కొత్తగా వచ్చేవారు అవగాహన లేకపోవడంతో ప్రమాదానికి గురవుతున్నారు గత రాత్రి కట్టవారి గూడెం కు చెందిన వాహనదారులు ప్రమాదానికి గురై కాలువలో పడిపోయినారు అదృష్టవశాత్తు మెత్తటి మట్టి కుప్పలు పై పడటంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇప్పటికీ నాలుగైదు ప్రమాదాలు జరిగాయి ఇప్పటికైనా కాంట్రాక్టర్లు ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ అధికారులు సరైన దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ ఒక ప్రకటనలో పత్రికా విలేకరుల ద్వారా అధికారులకు తెలిపారు

## కందులకమలమ్మదశదినకార్యక్రమం లోపాల్గొన్నగుడవర్తి నాగేశ్వరరావు

**నేలకొండపల్లి జూన్ 6 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెంలో శనివారం కందుల కమలమ్మ దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లాకమిటీ సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు పాల్గొని కమలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, కార్యక్రమంలో సిపిఎం పార్టీ నేలకొండపల్లి మండలకమిటి సభ్యుడుమార్తికొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## నందిన్నె గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి నివేదిక బస్సు యాత్ర

**నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి ఆదేశాల మేరకు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి. ( జూన్ 6)**
తెలంగాణ రాష్ట్ర గొర్రెలు - మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో కేటీదొడ్డి మండలం నందిని గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి నివేదిక బస్సు యాత్ర నిర్వహించబడింది.ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా శ్రీమతి సరిత తిరుపతయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు, మహిళలు, యువత, కార్మికులు, నిరుపేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఈ యాత్ర ఉద్దేశమన్నారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సరితమ్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్. తిరుమలేష్ వివిధ మండలలా అధ్యక్షులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల చైర్మన్లు, మహిళలు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**జిల్లాకు కేటాయించిన మహిళ సమాఖ్య ఆర్టీసీ బస్సుల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు చేపట్టాలి.**

**-ప్రభుత్వ పాఠశాల పునప్రారంభం లోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిపామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఖమ్మం ఆర్టీసీ డిఎం కు ఎస్ డబ్ల్యూఎఫ్ మెమోరాండం

**పలు సమస్యలను డిఎం తో చర్చించిన యూనియన్ నేతలు**

**--సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించిన డీఎం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
ఖమ్మం డిపోలో కండక్టర్ సర్వీసు లుగా ఉన్న డీలక్స్ బస్సులను వన్ మ్యాన్ సర్వీసులుగా మార్చిన వాటిని కండక్టర్ సర్వీస్ గా నడపాలని,డ్రైవర్ల డ్యూటీ చార్ట్ కౌన్సిలింగ్ తక్షణమే నిర్వహించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ డిపో మేనేజర్ ని కలసి మెమోరాండం అందజేయడం జరిగింది.సూర్యాపేట సర్వీసుల ఓవర్ టైమ్ సూర్యాపేట డిపోలో ఇచ్చినట్లుగా 03 గంటల 30 నిమిషాలుగా ఉండాలని,స్పేర్ లో ఉన్నవారికి డ్యూటీ బుకింగ్ లో డ్యూటీ కేటాయించిన తర్వాతే డీడీలు నింపాలని పలు స్థానిక సమస్యలపై మాట్లాడగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు.డ్రైవర్ల డ్యూటీ చార్టుకౌన్సిలింగ్నిర్వహిస్తామని,డీలక్స్ బస్సులతో డ్యూటీలు కోల్పోయిన వారికి బుకింగ్ లో ప్రాధాన్యతకల్పిస్తామని,ఉద్యోగులు కూడా సంస్థ ఆదాయం పెంచడానికి కృషి చేయాలని, ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని,విధి నిర్వహణలో ఏ విధమైన సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తేవాలని డిఎం సూచించారు. సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చిన డిపో మేనేజర్ కు యూనియన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో అధ్యక్ష,కార్యదర్శులు గడ్డ వెంకటయ్య,గుగ్గిళ్ల రోశయ్య,సహాయ కార్యదర్శి గుర్రం రామారావు,ఉపాధ్యక్షులు మద్దెల బాబు సభ్యులు కృష్ణార్జున రావు,ఏఎస్ రావు పాల్గొన్నారు.

## “బక్రీదు ‘పండుగ వల్ల పండితాపురం సంతకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చెల్లించాలి

### -సంత కాంట్రాక్టర్ భూక్య వీరన్న



**ిడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
బక్రీదు పండుగ కంటే నెలరోజుల ముందు నుండి పండితాపురం పశువుల సంతలో కామేపల్లి ఎస్సై మౌఖిక ఆదేశాల మేరకు సంతలో పోలీసులు స్వయంగా దగ్గర ఉండి పశువుల అమ్మకాలు కొనుగోలు జరగనివ్వలేదు. వారు గోవులను అమ్మకాలు కొనుగోలు జరిగినట్లయితే కేసులు పెడతామని బెదిరించడంతో వ్యాపారస్తులు రైతులు సంతకు రాకపోవడం వలన గోవుల తో పాటు ఎడ్లు బర్రెలు దూడలు కూడా కేసులు పెడతారేమోనని భయం చేత ఎవరు కూడా సంతకు తీసుకొని రాలేదని, దీనివలన నిరుద్యోగులమైన నాతోపాటు సంతను తీసుకున్న గిరిజనలు గిరిజ నేతరులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. సంతను బహిరంగ వేలం నిర్వహించేటప్పుడు బక్రీదుకు పశువుల అమ్మకాలు కొనుగోళ్లపై అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదని, అనూహ్యంగా ఇప్పటికిప్పుడు అలా చేయడం వలన నాలుగు వారాలపాటు పశువులు అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఉండటం వలన నష్టం జరిగిందని ఈ విషయాన్ని అధికారులు, గ్రామపంచాయతీ వారు సహృదయంతో ఆలోచించి నష్టాన్ని పూడ్చగలరని సంత కాంట్రాక్టర్ భూక్య వీరన్న సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్, డిపిఓ, పశుసంవర్ధక శాఖ జెడి, ఎండిఓ , కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ తదితర అధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని అక్రమ రవాణా జరుగుతున్న పశువులను తీసుకొచ్చి సంత ఆవరణలో కట్టి వేయడం వలన ఇంకా వ్యాపారస్తులు రైతులు ఆందోళన చెందుతూ అమ్మకాలు, కొనుగోళ్లు జరిగితే మా పశువుల్ని కూడా కట్టివేస్తారని భయం చేత ఎవరూ రావడం లేదని వీరన్న తెలిపారు. దయచేసి ఆ పశువులను కూడా ఎక్కడికైనా మార్పించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాదు, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య, ధరావత్ హరిచంద్ర, గుగులోతు రవి, మొగిలి శ్రీను, ఎస్.కె రబ్బానీ పాషా, చల్ల మల్లయ్య, తురక బిక్షం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06 :**
పచ్చదనం-పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకుచెత్త నిర్వహణ చేపట్టాలన్నారు అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెండు రోజుల సీఎం పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు

**బిఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం**



**షాద్‌నగర్ నియోజకవర్గం మీడియా టుడే ప్రతినిధి**
మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. జిల్లాకు వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆశించినప్పటికీ కొత్త హామీలు గానీ, నిధుల కేటాయింపులు గానీ ప్రకటించలేదన్నారు.పాలమూరు ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయంపై కూడా ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. జూరాల పరిధిలో చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం ఏరియల్ సర్వే నిర్వహించినప్పటికీ దాని వల్ల తెలంగాణకు ప్రయోజనం ఏమిటో చెప్పలేదని విమర్శించారు. కర్ణాటక ప్రాంతంలోని పనులు, చెక్‌డ్యామ్‌లను పరిశీలించడం ద్వారా రాష్ట్రానికి ఉపయోగం లేదని పేర్కొన్నారు. బాణాకచర్ల అంశంపై కూడా సీఎం ఎలాంటి ప్రస్తావన చేయలేదన్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కాలువలు, టన్నెల్లు, మోటార్లు, పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్ల నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో కనీస పురోగతి కూడా సాధించలేదని ఆరోపించారు. ప్రాజెక్టులో రూ.33,500 కోట్ల విలువైన పనులు పూర్తి చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించి తమదే కృషి అని చెప్పుకోవడం సరికాదన్నారు.ప్రాజెక్టు జాప్యానికి కాంగ్రెస్ పార్టీ వేసిన కేసులే కారణమని ఆరోపించిన ఆయన, రెండున్నర సంవత్సరాలు గడిచినా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాలువల తవ్వకాలు ప్రారంభించలేదన్నారు.సొంత జిల్లాకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తామని సీఎం ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు, విద్యుత్, యూరియా, వృద్ధులకు పెంచిన పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ సామాజిక వర్గం కూడా కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా లేదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు పాలమూరు ప్రాజెక్టులో తమ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తాము ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించి వాటిని పూర్తి చేయాలని కోరారు..

# ప్రభుత్వ నిర్లక్ష్యంమే రైతు కనకయ్యను బలి తీసింది

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06**

ప్రభుత్వ నిర్లక్ష్యంమే రైతు కనుకయ్యను బలి తీసింది అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ పండించిన పంటను 45 రోజులు గా కొనకుండా ఆలస్యం వర్షం లో వడ్లు తడిచిన ఆవేదన చెందిన కనకయ్య.తడిచిన వడ్లు కొనాలని ప్రాధేయ పడితే 40 సంచులు కట్ చేశారు రైతు, బంధువులకు చెపుతు కలత చెందిన కనకయ్య బలై పోయాడు నేను మళ్ళీ గెలుస్తా తొక్కుతా పండబెడతా తొండల బాష, తొత్తిరి భాష మాట్లాడుతున్నావ్ రేవంత్, రైతు లకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటో ఒక్కటి చెప్పాలి రేవంత్ రెడ్డి. అన్నారు ఎరువుల సరఫరా లో విఫలం రైతు బందు ఇవ్వడం లో ఫెయిల్, రైతులు చనిపోతే రైతు బీమా అందడం లేదు రైతు లు పండించిన పంట కొనక రైతులను బలి తీసుకుంటున్నారు.రెండు నెలల నుండి కల్లాల వద్ద వడ్లు పోసుకొని ఎదురుచూస్తున్న రైతు ల గోస కనపడటం లేదా రేవంత్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గం చేర్వా పూర్ లో సంచులు ఎత్తకపోవడం తో చెదలు పట్టిన దుస్థితి. మంత్రి రాజనర్సింహ నియోజకవర్గం లోని వెంకటాపూర్ లో ఒక్క క్వింటాలు ఇప్పటి వరకు కొనలేదు మరణించిన కనకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎలాంటి కోతలు లేకుండా వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు కనకయ్య మృతి తీవ్రంగా కలిచి వేసిందని, కుటుంబానికి అండగ ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నారాయణ రావు పేట మండలం కేంద్రం లో మృతి చెందిన రైతు కనకయ్య మృత దేహానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట నియోజకవర్గం నారాయణ రావు పేట మండల కేంద్రం కు చెందిన రైతు పల్లెవేని కనకయ్య గుండె పోటు తో మృతి చెందగా మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .

# షాద్‌నగర్‌కు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరం

## షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.బాలరాజ్ గౌడ్

### లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి ఫలించింది

**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి**

షాద్‌నగర్: షాద్‌నగర్ నియోజకవర్గానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఒక వరమని షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. బాలరాజ్ గౌడ్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఎదురవుతున్న ఆటంకాలు ఒక్కొక్కటిగా తొలగిపోతూ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానిక రైతులు, ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం స్థానిక రైతులు, ప్రజా సంఘాలు, పాలమూరు ప్రాజెక్టు అధ్యయన వేదికతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా దీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.రిజర్వాయర్ పూర్తయితే ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు కూడా సాగునీరు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగి రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు భూసేకరణ, నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బాలరాజ్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిసి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, పనులు వేగంగా ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుం దని, ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని బాలరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి కోసం చేసిన ఉద్యమాలు పోరాటాలను ఆయన గుర్తు చేసుకుంటూ ఓ ఫోటో విడుదల చేశారు..



# హోంగార్డు నాగిని రాజేందర్‌కు : సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06 :**

పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి,35 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాగిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, రాజేందర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. కమీషనరేట్ కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన నాగిని రాజేందర్, తన 35 ఏళ్ల సర్వీసు లో ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన రాజేందర్ శేష జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో నాగిని రాజేందర్ కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ,విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అధికారులు అభినందించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హోంగార్డ్స్ శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి, కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 20న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

## - పరిష్కారానికి మంచి అవకాశం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 06(మీడియా టుడే):**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీన (శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదిక అని పేర్కొన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, వివాహ సంబంధిత వివాదాలు, ఆస్తి పంపకాలు, అద్దె వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-చలాన్, సైబర్ క్రైమ్, చిన్న దొంగతనం, టెలిఫోన్, మనోవర్తి, బ్యాంకు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల అంగీకారంతో కేసులు పరిష్కారమవుతాయని, తుది తీర్పుపై అప్పీల్‌కు అవకాశం ఉండదని పేర్కొన్నారు. దీని ద్వారా సమయం, ధనం ఆదా అవడంతో పాటు కోర్టుల చుట్టూ తిరిగే అవసరం ఉండదన్నారు.జిల్లాలోని కక్షిదారులు తమ న్యాయవాదులు లేదా సంబంధిత కోర్టులను సంప్రదించి కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# లింగారెడ్డిగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మైనర్ బాలురు మృతి

**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి**



షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలయ్యారు. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు బాలురు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, అత్యంత వేగంగా వెళ్తున్న బైక్ ముందుగా ఓ జేసీబీని ఢీకొని, అనంతరం ఎంఎస్ఎన్ బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదం తీవ్రతకు బైక్ పూర్తిగా ధ్వంసమై, బాలురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుల వయస్సు సుమారు 16 సంవత్సరాల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అయితే వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రజా పాలనా ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 6**



తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనా ప్రత్యేక ప్రణాళికలో భాగంగా చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్, గ్రామ సర్పంచ్ కమలాబాయి, ఉపసర్పంచ్ బి.శివుడు, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఏఈఓ, వార్డు సభ్యులు, కోట్ల రాము, గోవిందు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఆశా వర్కర్లు లక్ష్మి, సుజాతతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్నికాపాడుకుందాం మానవాళిని రక్షించుకుందాం

## నేలకొండపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్.శీలంవెంకటలక్ష్మిపిలుపు



**నేలకొండపల్లి జూన్ 6మీడియా టుడే**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని . నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం నందు గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి.బుద్ధ విహార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బంతే సద్ద రెక్కీత.మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుంటేనే పకృతిలోని మానవులతో పాటు సమస్త జీవులు సంతోషంకరంగా జీవిస్తాయని చెప్పారు. పకృతి లోని మానవులు మాత్రమే పర్యవరణానికి విగాతం కలిగిస్తున్నారని ఇప్పటికైనా మానవుల యొక్క నిత్యజీవితంలో ప్లాస్టిక్ ను వాడుకోవటం తగ్గించాలని, మొక్కలను,చెట్లను.అడవులను సంరక్షించుకున్నప్పుడే మానవాళితోపాటు సమస్త జీవులు జీవిస్తాయని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రీన్ వే ఎన్వాల్మెంట్ వ్యవస్థాపకులు రవికుమార్ 7వ,వార్డు నెంబర్ లింగం ఎలమంద, గ్రామ పెద్ద కాసాని నాగేశ్వరావు గౌడ్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ, పగిడి కత్తుల కళ్యాణ్., పగిడి కత్తుల వినయ్ కుమార్ , సూదుల భార్గవ్. బొడ్డు స్టాలిన్ (వాచ్మెన్)తదితరులుపాల్గొన్నారు.

# కందులకమలమ్మ దశ దిన ఖర్మ కు హాజరైనమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొడాలి గోవిందరావు

**నేలకొండపల్లి జూన్ 6 మీడియా టుడే**




నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో కందుల కమలమ్మ దశదినకర్మ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు.నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతా రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరి భద్రయ్య. నల్లాని మల్లికార్జున , చావాసత్య ప్రసాద్. తదితరులు హాజరై దివంగత కమలమ్మచిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కమలమ్మకుటుంబసభ్యులకు వారు సంతాపం తెలిపారు.

# పెన్షన్ దారుల ఐరిష్,బయోమెట్రిక్

**కార్యక్రమంలో పాల్గొన్న తాజా**

**మాజీ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

8వ డివిజన్, గోపాలపురంలో మున్సిపల్ ఆధికారులు పెన్సన్ దారుల ఐరిష్,బయోమెట్రిక్ గుర్తింపు కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా చైర్మన్ లకావత్ సైదులు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదులుమాట్లాడుతూ పెంక్షన్ లబ్ధిదారులు ఐరిష్, బయోమెట్రిక్ విధానం తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. తద్వారా తమ బ్యాంకు ఖాతాలో నెల వారి పెంక్షన్ డబ్బులు జమావుతాయని పేర్కొన్నారు. పెంక్షన్ లబ్ధిదారులు ఈఅవకాశాన్నిఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సైదులు గారితో పాటు స్థానిక నాయకులు సుదర్శన్, నాగబ్రమ్మం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల పంటల సాగుకు ముందస్తు ప్రణాళిక అవసరం

**- రైతులకు మాజీ ఎంపీటీసీ సోమన్నపూర్తి శ్రీనివాస్ సూచన**

**రైతులకు మాజీ ఎంపీటీసీ సోమన్నపూర్తి శ్రీనివాస్ సూచన**

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 06:-**



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సరైన పంటలను ఎంపిక చేసుకొని, సాగుకు అవసరమైన ఎరువులు మరియు విత్తనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్నపూర్తి శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన తర్వాత రైతులు డీఏపీ, యూరియా వంటి ఎరువులు మరియు విత్తనాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి తలెత్తకుండా రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రాంతంలోని నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ పరిస్థితులను పరిశీలించి లాభదాయకమైన పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డీఏపీ, యూరియా వంటి ఎరువులతో పాటు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలు వేసే సమయంలో ఎరువులు, విత్తనాల కొరత కారణంగా సాగు పనులు ఆలస్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుచూపుతో వ్యవహరించి ఈ వర్షాకాలంలో మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.

# రైతులకుపెసలు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య

**నేలకొండపల్లి జూన్ 6 మీడియా టుడే**



నేలకొండపల్లి సొసైటీ కార్యాలయంలో శనివారం రైతులకు పెసలు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పచ్చి రొట్ట ఎరువులైన జీలుగు. పెసలు. సొసైటీలో అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు వచ్చి తీసుకోవాలని రమణయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నున్న అనిల్. సొసైటీ సిబ్బంది. ఖమ్మం వెంకటేశ్వర్లు. నాగేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

# నాగపూర్ గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్06**



ఆదిలాలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోనీ నాగపూర్ గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు శనివారం ఘనంగా నిర్వాహించారు. ఈవేడుక ల్లో గ్రామ పెద్దలు కొమ్ము రామ్చందర్, గ్రామ పటేల్ కందుకూరి జీవన్,లు పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మట్లాడుతు దేశానికి ఛత్రపతి శివాజీ స్ఫూర్తి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జాదవ్ కల్పన, ,శుభాష్ పటేల్, గంగాదారి వెంకన్న తదితరులూ పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా 10 అంశాలతో రామాపుర**

**గ్రామంలో సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు**

**అన్ని ప్రభుత్వ శాఖలు అయిన విద్య,వైద్యం,వ్యవసాయం**

**పోలీస్,రెవెన్యూ శాఖ,ఉపాధి హామీ,అంగన్ వాడి,మహిళా సంఘాల ఉన్నత అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు**



**చిలుకూరు :-జూన్ 6(మీడియా టుడే )**

గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయం పైళ్ల పరిశీలన గ్రామంలో ప్రధాన రహదారిలో మరియు ప్రతి వీధి వీధిన ఉన్నటువంటి డస్ట్ బిన్ ప్రాంతాలను పరిశీలించి వాటిని శుభ్రపరుస్తూ చెత్త విధానాన్ని నాలుగు విధాలుగా రూపొందించే విధానాన్ని తెలిపారు పొడి చెత్త, తడి చెత్త, క్యానిటరీ చెత్త, ప్రత్యేక చెత్త అని ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి నాలుగు డబ్బాలు ఇస్తామని తెలిపారు. ఆరోగ్యం మరియు సంక్షేమ కార్యక్రమాలు సంబంధిత శాఖల వారు ప్రజల వద్దకు వెళ్లి వారు వేయవలసిన టీకాలు మరియు మందులు అందిస్తూ తగు జాగ్రత్తలను తీసుకోమని తెలియపరుస్తున్నారు. పోలీస్ శాఖ వారు ప్రజలకు రవాణా సమయంలో హెల్మెట్ వినియోగం తెలియపరుస్తూ సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో హెల్మెట్ బైక్ డ్రైవ్ చేసేవారు మరియు వెనక కూర్చున్న వారు కూడా పెట్టుకోవాలని తెలియపరిచారు యువత డ్రగ్స్ బానిస కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు మహిళల పట్ల బాధ్యత భావాన్ని పాటిస్తే చర్యలు తీసుకుంటామని ఆన్లైన్ వ్యాప్లలో బెట్టింగ్లు పెట్టి మోసపోవద్దని ఫైబర్ నేరగాళ్లు పంపి ఫేక్ నోటిఫికేషన్ ల లింకులు క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని ప్రజలకు యువతకు మంచి సందేశాన్ని అందించారు. వ్యవసాయ శాఖ వారు భూమి యొక్క సారవంత పరీక్షలు మరియు భూమి బలం కోసం వినియోగించవలసిన జీలుగులు ఫాటోస్ నత్రజనులకు సంబంధించినటువంటి మందులు మరియు మంచి రకం విత్తనాలు వాటి వినియోగం గురించి తెలియపరిచారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యవసాయ భూములలో వరి కొయ్యలు తగలబెట్టకూడదు అని తెలియపరిచారు. విద్యాశాఖ వారు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పాసైన విద్యార్థుల సంఖ్యను తెలియపరుస్తూ మంచి ర్యాంకులు సాధించాము మెరుగైన విద్యను అందిస్తామని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడం మా బాధ్యత అని తెలియపరిచారు యువత చెడుదారులకు వెళ్లకుండా క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని అందించారు ప్రతి కార్యక్రమంలో అన్ని శాఖలు ఉద్యోగులు మరియు రాజకీయ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# బాలబాలికల సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మహిళల,బాలికల భద్రతే మా బాధ్యత : సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్**

**కరీంనగర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06**

: బాలబాలికలబ సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేవస్ కన్వెన్షన్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాల పంచాయతీపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల దౌర్జన్యాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, ఆన్లైన్ వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత సురక్షితంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో బాలల సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. బాలల అభిప్రాయాలకు విలువనిస్తూ, వారి ఆలోచనలకు వేదిక కల్పించేందుకు బాల పంచాయతీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. “బాలల హక్కుల పరిరక్షణకు, వారిలో నాయకత్వ వికాసానికి ‘ఇదొక అద్భుతమైన వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తమ గ్రామం, పాఠశాల, కుటుంబం, సమాజ పరమైన సమస్యలను స్వయంగా గుర్తించడమే కాకుండా ఆయా సమస్యలపై చర్చించి పరిష్కారాలను వెతకడం అద్భుతమని ఆయన పేర్కొన్నారు ఆలోచనా శక్తిని, దృక్పథాన్ని విస్తృతపర్చుకోవడం వారిలో ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యం, విద్య, బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, సాంకేతికత వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు, రక్షణ అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.

**మహిళల,బాలిక భద్రతే మా బాధ్యత : సీపీ గౌష్ ఆలం**




కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు, బాలల భద్రత కల్పించడమే తమ బాధ్యత అని, అందుకే జిల్లా పోలీసు శాఖ మహిళలు, బాలికల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో బాలికలను రక్షించేందుకు వినూత్న కార్యక్రమాలు ఇప్పటికే చపట్టామని, అందులో భాగంగానే ‘స్నేహిత’ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా ‘సీక్రెట్ బాక్స్’ లను ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశించామని సీపీ తెలిపారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా, వేధింపులనైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని, వాటి తాళం చెవులు మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సీపీ సూచించారు. బాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అందు వల్ల నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని సీపీ పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత, పుల్లయ్య, రమేష్లతో పాటు షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగానికి చెందిన సభ్యులు, మహిళలు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# నటనతో అలరిస్తున్న ఉన్నతాధికారి కిరణ్

**హోదాను మరిచి, నటనతో కార్మికులతో మమేకం**




**మందమర్రి / మీడియా టుడే జూన్ 5, 2026:**

ఏరియాలో ఐఈడి డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న కాందారి కిరణ్ కుమార్ సహజమైన తన నటనతో అటు అధికారులను, ఇటు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. ఏరియా ఉన్నత అధికారిగా సింగరేణికి తనవంతు సేవలు అందిస్తూనే, సింగరేణి కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో తన హోదాను మరిచి, కార్మికులతో కలిసి, నటనతో ప్రజలకు పలు అంశాలపై చైతన్యం కలిగిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సింగరేణి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయనే ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు వీక్షణకులను విశేషంగా అలరించగా, తనదైన నటన కౌశల్యంతో వీక్షకులను మంత్రముగ్గులు చేశారు. ముఖ్యంగా ఆయన పోషించిన అంబేద్కర్, రైతు పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రలకు ప్రాణం పోశారు. గతంలో సైతం ఆయన పలు కార్యక్రమాలలో తన నటన కౌశల్యాన్ని ప్రదర్శించినప్పటికీ ఏరియా ఉన్నత అధికారిగా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తూ, కమ్యూనికేషన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కార్మికులతో కలిసి కళాకారునిగా పాత్రలో లీనమై నటించడం గొప్ప విషయమని పలువురు ఆయన కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలందరికీ అత్యంత తొందరగా చేరువయ్యేది కేవలం కళా రంగం అని తెలిపారు. కలల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయాలని సదుద్దేశ్యంతో పలు పాత్రలు పోషించడం జరిగిందన్నారు. దీనికి సహకరిస్తున్న తోటి అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రత్యేక వార్డు సభలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 6:**
రాయికల్ పట్టణంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 4వ వార్డులో శనివారం ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్, వైస్ చైర్పర్సన్ తురుగ సౌజన్య మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, "జల్ సంచయ్ - జన్ భగిదరి' పథకం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటు, సురక్షిత తాగునీటి సరఫరా మరియు నిర్వహణ, వనమహోత్సవం కింద మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తు నిర్వహణీ-భద్రత అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**5వ వార్డులో.**
పట్టణంలోని 5వ వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఇందులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అర్హులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కునారపు మానస భూమేష్, కో ఆప్షన్ సభ్యులు వల్లకొండ మహేష్, సుధావేణి లత, మున్సిపల్ మేనేజర్ వెంకట్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పిలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తక ఆవిష్కరణ



**రాయికల్-మీడియా టుడే-జూన్ 6:**
రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి, కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల బోటనీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పడాల తిరుపతి శనివారం రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోటనీ పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోటనీ పాఠ్యపుస్తక సబ్జెక్ట్ కమిటీ సభ్యునిగా సేవలందిస్తున్న డా. తిరుపతి కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల విద్యా నాణ్యత పెంపు, బోధనలో నూతన విధానాల అమలుపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా తమ కళాశాల పూర్వ విద్యార్థి, పూర్వ అధ్యాపకుడు రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవలు అందించడం గర్వకారణమని ప్రిన్సిపాల్ ఎస్. నిర్మల పేర్కొన్నారు. అనంతరం అధ్యాపక బృందం డా. తిరుపతిని శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏజీఎంసీ సభ్యుడు రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా అమ్మిన సరఫరా చేసిన కఠిన చర్యలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 6:**
గుడుంబా అమ్మిన సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ అన్నారు. రాయికల్ మండలం రాజనగర్ తండాకి చెందిన బాణావత్ సరిత ద్వి చక్ర వాహనంపై నాటు సారాయిని సరఫరా చేస్తుండగా రాయికల్ శివారులో జగిత్యాల ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. సరిత వద్ద నుండి 6లీటర్ల నాటు సారాయిని, ద్వి చక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినారు. తదుపరి తహశీల్దార్ ముందు లక్ష రూపాయలకు బైండ్ ఓవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గుడుంబాను అమ్మిన సరఫరా చేసిన వారిపై....అదే విధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు బెల్లం, పట్టిక విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఈ దాడుల్లో ఎస్సై స్వప్న, సిబ్బంది మంజుల, మహేందర్, వెంకటేష్, బాబు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో అధ్యాపక మెలకువలపై చర్చా కార్యక్రమం

### అధ్యాపకులు మనసుపెట్టి భోదించాలి: ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 06 :**
శాతవాహన విశ్వవిద్యాలయంలో "అంతర్గత నాణ్యత ప్రమాణాల సెల్ " (ఐ క్యూ ఏ సి) ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ కన్వీనర్ గా అధ్యాపకులకు భోదన పద్ధతులు, మెళుకువలపై చర్చ కార్యక్రమం రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా అమెరికాలోని అయోవా రాష్ట్రంకు చెందిన కృష్ణ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ సంస్థ అధ్యక్షులు, ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ వక్తగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో వారికి సృజనాత్మక భావనలను కలిగించడంలో పరిశోధనలలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమని పరిశ్రమలకు విద్యాసంస్థలకు మధ్య బంధాన్ని ఏర్పరచడంలో, పోటీ ప్రపంచంలో అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను మానసికంగా దృఢంగా చేయడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ఉంటుందని తెలుపుతూ అధ్యాపకులు విద్యార్థులకు మనసుపెట్టి బోధించాలని దానితో విద్యార్థులు పరిపూర్ణత సాధించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకుంటారని, వారికి వెన్నెముకగా ఉండి విలువలు పెంచడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులకు ఎల్లవేళలా అన్ని రకమైన సహాయ సహకారాలు అందించడమే అధ్యాపకులు చేయవలసిన ప్రథమ కర్తవ్యమని తెలియజేస్తూ బోధకుల పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మ ధైర్యం నింపే ఆచార్యులు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా అధ్యాపకులకు తమ యొక్క బాధ్యతలతో పాటు విద్యార్థులకు అధ్యాపకులకు మధ్య అంతరాలు తొలగిపోవడానికి, విద్యార్థులు తమ నైపుణ్యాలు, సృజనాత్మకతలను పంచుకోవడంతో వారికి దిశా నిర్దేశం చేయటం ద్వారా అధ్యాపకులకు యువతలోని ప్రతిభని వెలికితీయటం సులువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి టు వీసీ డా. హరికాంత్, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ రమాకాంత్,డాక్టర్ మనోహర్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సి డి సి డీన్ డా. జాఫర్, కన్వినర్ డా. శ్రీరంగ ప్రసాద్ అకాడమిక్ సెల్ డైరెక్టర్ డా.సరసిజ, ఆచార్య సుజాత, ఆచార్య వరప్రసాద్, డా.మునవర్, పరిపాలన అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్ట్స్, సైన్స్, కామర్స్, న్యాయ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# వాతావరణం అనువుగా ఉన్నప్పుడే విత్తనాల విత్తుకోవాలి.. ఏవో సాయి శివ

### భూమి తగినంత తేమ సంతరించుకున్నప్పుడే పంటలకు అనుకూలంగా ఉంటుంది

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ప్రస్తుతం వాతావరణం ఎల్లినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున తొందరపడి రైతులు విత్తనాలు విత్తుకోవద్దని ఎర్రుపాలెం మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ రైతులకు సూచించారు. శనివారం రైతులతో మాట్లాడుతూ వర్షాలు పూర్తిస్థాయిలో కురిసి భూమి తగినంత తేమ సంతరించుకున్నప్పుడే పత్తి విత్తనాలు నాటాలని ప్రస్తుతం వాతావరణ సహకరించనందున తొందరపడి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. భూమి చల్లబడేందుకు కనీసం 60 నుంచి 100 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం అవసరం ఉన్నందున రైతులందరూ అలాంటి అనువైన సమయంలో విత్తనాలు విత్తుకోవటం శుభ పరిణామం అన్నారు. అధిక ధరలకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి పొడి నెలలో విత్తితే మొలకలు సరిగా రాక నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పత్తి విత్తనాల విత్తన కాలం జూలై 15 వరకు కొనసాగుతున్నందున రైతులు ఆందోళన



చెందకుండా వాతావరణ మార్పులను గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన వేడుకలు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ప్రముఖ వైద్యులు మధిర కెవిఆర్ హాస్పిటల్ అధినేత కోట రాంబాబు జన్మదిన వేడుకలను స్థానిక ఎర్రుపాలెం శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం నవశకం అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మదిర నియోజకవర్గ ప్రజానీకానికి సుపరిచితులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులుగా కీర్తింపబడుతున్న వ్యక్తిత్వం ఉన్న మనిషి, పేద ధనిక వర్గాలకు అతి తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందిస్తున్న సేవా తత్పరులు కోటా రాంబాబు జన్మదినోత్సవం జరుపుకోవటం మహానందమని రమేష్ పేర్కొన్నారు. తొలత ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన జన్మదిన ఉత్సవాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బనిగండ్లపాడు సర్పంచ్ బలుసుపాటి జయరాజ్, మామునూరు మాజీ సర్పంచ్ మారాభత్తుల మోహన్రావు, బొబ్బిళ్ళపాటి బాబురావు,నవశకం సభ్యులు దేవరకొండ సుధాకర్, సగ్గుర్తి ముత్యాలరావు, ఆరుకుట్ల బాబురావు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యామ్ వివిధ గ్రామాలకు చెందిన పలువురు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## స్కాలర్షిప్ ప్రోత్సాహకాల పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-జూన్ 6:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో శనివారం ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. 33 మంది విద్యార్థులకు 800 చొప్పున స్కాలర్షిప్ లు, ఏడుగురు రైతులకు పచ్చిమేత ప్రోత్సాహకం 18000 రూపాయలు నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ జగిత్యాల మేనేజర్ లక్ష్మీపతి, సూపర్వైజర్ భారతపు రాజేష్, ఆలూరు పాలసేకరణ కేంద్రం అధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి, లక్కం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి చూపునిచ్చిన గంగారాం



**రాయికల్-మీడియా టుడే-జూన్ 6:**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన అట్కాపురం గంగారాం(57) శుక్రవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు మరణానంతరం ఆయన కండ్లు సజీవంగా ఉండాలనే మానవత దృక్పథంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానం చేశారు. ఆ కళ్ల ద్వారా ఇద్దరికి కొత్త చూపు లభించింది. గంగారాం కుటుంబ సభ్యులను సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేశ్, గ్రామ నాయకులు తదితరులు అభినందించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103